


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




visit us @ https://www.suryaepaper.com

సంపుటి 19 | సంచిక 154

సోమవారం | 23 మార్చి 2026 | విజయవాడ | పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ పరాభవ నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత రుతువు, చైత్ర మాసం శుక్ల పక్షం, పంచమి రా.9.49, కృత్తిక రా.11.58 వర్జ్యం మ.12.45 నుంచి 2.14 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.35 నుంచి 1.21 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

## గ్రీన్‌లాండ్‌ను కాపాడుతాం



6లో

- ఈయూ పిలవగానే వెళ్లడానికి మేం రెడీ
- డియాగో గార్షియాపై మిస్సైల్ ఎటాక్‌తో మాకు సంబంధం లేదు
- ఇరాన్ సైన్యం కీలక ప్రకటన

## ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించండి




6లో

- అసెంబ్లీ ఎన్నికల వేళ అధికారులకు ఈసీ ఆదేశాలు

అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, బంగాల్ శాసనసభ ఎన్నికలతో పాటు మరో ఆరు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ రోజున మొత్తం 2,18,807 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల కమిషనర్లకు (సీఈఓలకు) సూచించింది.

# పాలనలో రారాజు

## ప్రధాని నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు



- విరామం లేకుండా 8,931 రోజుల పాటు పాలకుడిగా సత్తా
- పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డు బద్దలు
- వరుసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీ పక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత
- దీర్ఘకాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర తొలి నేత కూడా మోడీయే

తన రాజకీయ జీవితంలో ప్రధాని మోదీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. 8,931 రోజుల పాటు (గుజరాత్ సీఎం పదవీకాలం సహా) ఎలాంటి విరామం లేకుండా దేశంలో సుదీర్ఘకాలం ప్రభుత్వ అధిపతిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. ఇప్పటి వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న ఈ రికార్డును మోదీ అధిగమించారు. చామ్లింగ్ సిక్కిం ప్రభుత్వ అధిపతి (ముఖ్యమంత్రి)గా 8,930 రోజులు పనిచేశారు.

వివరాలు-6లో

## ఇంధన కొరతపై ప్రధాని సమీక్ష


- పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ మంత్రులతో ప్రధాని కీలక భేటీ
- పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో - నిరంతరంగా ఇంధన సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్దేశాలు



6లో

## నేడు మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు
# సీఎం శంకుస్థాపన

- లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యం !
- రాజయ్యపేటలో రూ. 1,35,964 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్
- అనకాపల్లి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు శ్రీకారం
- ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా భారీ పెట్టుబడితో రాష్ట్రానికి ఇండస్ట్రియల్ బూస్ట్
- అనుబంధంగా క్యాప్టివ్ పోర్టు, మరో 6,000 మందికి ఉపాధి
- భూమి పూజకు హాజరు కానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, కేంద్ర మంత్రులు




ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సత్ఫలితాలు దక్కుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు ఉత్పత్తి సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా రాష్ట్రంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఈనెల 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులతో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు.సుమారు రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తూ, మొదటి దశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు.



2లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

3లో

## అన్నదాతలకు
# సర్కార్ అండ

## రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల

- 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందజేత
- పంటల మార్పిడి చేస్తే బోనస్ ఇస్తామని ప్రకటన
- తొలి విడతగా రూ.3,590 కోట్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ
- సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వేదికగా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుతు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్టంలో ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు.

## "స్వర్ణాంధ్ర ప్రదేశ్" లక్ష్యంగా 2047 విజన్

- ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా హైదరాబాద్ అభివృద్ధి ప్రస్థానం
- బంజరు భూమి నుంచి ఐటీ హబ్‌గా మారిన సైబరాబాద్
- బిల్ గేట్స్‌తో భేటీ,మైక్రోసాఫ్ట్ ను హైదరాబాద్‌కు తీసుకువచ్చిన విశేషాలు
- పీపీపీ విధానంతో హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం గుర్తుచేసిన సీఎం
- ఐఎస్బీ, జీనోమ్ వ్యాలీతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు
- అమరావతి, పోలవరం రాష్ట్ర భవిష్యత్తుకు జీవనాధారాలు
- చంద్రబాబు నాయుడు సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 లో కీలక ప్రసంగం

హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు.



2లో

## అంతా ఇంతే!




ఇంధనమే కాదు 5 రాష్ట్రాల్లో గెలవాలంటే ధనం కూడా కావాలి సార్

## ఏపీ వృద్ధిరేటు 15 శాతమే తమ లక్ష్యం

- అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం
- రాజధానిలో జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉంటాయి
- హైదరాబాద్ అభివృద్ధిలో తన పాత్రను గుర్తుచేసుకున్న సీఎం
- మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంపై విశేషాలు వెల్లడి

2లో

## త్వరలోనే బీసీ రక్షణ
# చట్టానికి తుది రూపు

- బీసీ రక్షణ చట్టం తుది మెరుగులు దిద్దుకుంటోంది
- జగన్ హయాంలో బీసీల హక్కులు భూస్థాపితం
- నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు సవిత, కొలుసు పార్థసారథి



7లో

## ప్రతి నీటి బొట్టు కాపాడాలి
# భవిష్యత్తును రక్షించాలి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



2లో

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై పిలుపునిచ్చారు. ప్రతి జీవికి ప్రాణాధారమైన నీటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్), ఎన్డీయే రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ జల సరఫరా శాఖలు సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నీటి సంరక్షణ, నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.


సూర్య






# నేడు మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు సీఎం శంకుస్థాపన

● లక్ష ఉద్యోగాల కాల్పనే లక్ష్యం ! ● రాజయ్యపేటలో రూ. 1,35,964 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్ ● అనకాపల్లి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు శ్రీకారం ● ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా భారీ పెట్టుబడితో రాష్ట్రానికి ఇండస్ట్రియల్ బూస్ట్ ● అనుబంధంగా క్యాప్టివ్ పోర్టు, మరో 6,000 మందికి ఉపాధి ● భూమి పూజకు హాజరు కానున్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు సత్ఫలితాలు దక్కుతున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు ఉత్పత్తి సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా రాష్ట్రంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఈనెల 23న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులతో కలిసి ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగనుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రెండు దశల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తూ, మొదటి దశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. పూర్తి స్థాయిలో ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉండనుంది. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా ప్రత్యేక క్యాప్టివ్ పోర్టును కూడా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం అదనంగా రూ. 11,198 కోట్ల పెట్టుబడితో 316 ఎకరాల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పోర్టు నిర్మించనున్నారు. దీని ద్వారా మరో 6,000 మందికి ఉపాధి లభించనుంది. ఈ ప్రాజెక్టుతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా రూపాంతరం చెందనుంది.



ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో మరో భారీ ముందడుగు పడుతోంది. రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు గత 21 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు ఉత్పాదక సంస్థ ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎంఎన్ఎస్ ఇండియా), రాష్ట్రంలో అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఈనెల 23వ తేదీన ( నేడు) ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రులతో కలిసి భూమిపూజ చేయనున్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్నే మార్చగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**లక్ష ఉద్యోగాలతో భారీ ప్రాజెక్టు**

సుమారు రూ.1,47, 162 కోట్ల భారీ పెట్టుబడితో 5,465 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరగనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. మొత్తం రెండు దశల్లో ఈ ప్రాజెక్టును పూర్తి చేయనున్నారు. తొలిదశలో 7.3 మిలియన్ మెట్రిక్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, ఈ ప్లాంట్ ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది. దేశీయంగా పెరుగుతున్న ఉక్కు డిమాండ్‌ను అందుకోవడంలో ఈ ప్లాంట్ కీలక పాత్ర పోషించనుంది.

**అనుబంధంగా క్యాప్టివ్ పోర్టు.. మరో 6,000 ఉద్యోగాలు**

ఈ భారీ స్టీల్ ప్లాంట్‌కు అనుబంధంగా ఏఎంఎన్ఎస్ ఇండియా సంస్థ ప్రత్యేకంగా ఒక క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనుంది. ఇందుకోసం అదనంగా రూ.11,198 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 316 ఎకరాల్లో 50 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ పోర్టును అభివృద్ధి చేస్తారు. ఈ పోర్టు నిర్మాణం ద్వారా మరో 6,000 మందికి ఉపాధి లభించనుంది. ఈ స్టీల్ ప్లాంట్, క్యాప్టివ్ పోర్టు రాకతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఒక ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా (హబ్) రూపాంతరం చెందనుంది.

**ప్రభుత్వం సంపూర్ణ సహకారం**


ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోంది. పరిశ్రమకు అవసరమైన నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను శరవేగంగా కల్పిస్తోంది. ప్లాంట్‌ను జాతీయ రహదారి-16తో అనుసంధానించేందుకు 4 లేన్ల రహదారి విస్తరణ పనులను కూడా ప్రభుత్వం చేపట్టింది.

**సీఎం పర్యటన వివరాలు**

సోమవారం జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరవుతారు. ఆయన అమరావతి నుంచి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం రాజయ్యపేటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:40 గంటలకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ నమూనాను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరించి, అవగాహన ఒప్పందాల కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిశాక తిరిగి అమరావతికి పయనమవుతారు.

ఈ భూమిపూజ కార్యక్రమానికి కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు అనిత, టి.జి. భరత్, ఎంపీ సి.ఎం. రమేశ్ సహా పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

## చంద్రబాబు దార్శనికతే ఏపీ అభివృద్ధికి బలమైన పునాది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వంటి దార్శనికుడు రాష్ట్రానికి నాయకత్వం వహించడం ప్రజల అదృష్టమని కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో జరగనున్న భారీ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆయన విశాఖపట్నం చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న కుమారస్వామికి బీజేపీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్లలో ఒకటికి శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కీలక ఘట్టమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి, చిత్తశుద్ధి వల్లే ఈ ప్రాజెక్టు సాధ్యమైందని ప్రశంసించారు. అనంతరం కుమారస్వామి రోడ్డు మార్గాన విశాఖ స్టీల్ ప్లాంట్ హిల్‌టాప్ గెస్ట్ హౌస్‌కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేయనున్నారు. సోమవారం ఉదయం సీఎం చంద్రబాబుతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో సంయుక్తంగా రూ. 1,47,162 కోట్ల భారీ పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నాయి. ఈ ప్రాజెక్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఇప్పటికే ఒప్పందాలు కుదిరాయి. ఈ పరిశ్రమను రెండు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశలో 7.3 మిలియన్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించాలని యోచిస్తున్నారు. ఈ మెగా ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 60 వేల నుంచి 65 వేల మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. రాష్ట్ర పారిశ్రామిక రంగ అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## ప్రతి నీటి బొట్టు కాపాడాలి




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నీటి సంరక్షణ ప్రాముఖ్యతపై పిలుపునిచ్చారు. ప్రతి జీవికి ప్రాణాధారమైన నీటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా జల్ జీవన్ మిషన్, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్), ఎన్డీయే రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ జల సరఫరా శాఖలు సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నీటి సంరక్షణ, నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. స్థిరమైన నీటి వనరుల అభివృద్ధి నుంచి సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ వరకు వివిధ చర్యలు తీసుకుంటున్నామని, ఇవి ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ తరాల నీటి భద్రతను కూడా కల్పిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా "ప్రతి నీటి బొట్టును కాపాడుకుందాం.. మన భవిష్యత్తును రక్షించుకుందాం" అంటూ ప్రజలందరికీ పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు.


## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన హోం మంత్రి



అనకాపల్లి, సూర్యప్రతినిధి : ఉత్తరాంధ్రకు ప్రసిద్ధి చెందిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేయవలయంలో అమావాస్య వార్షిక జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పట్టువస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఆరాధనలు చేశారు. ఈ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యేకొణతాల రామకృష్ణ అమ్మవారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేయగా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, హౌసింగ్ బోర్డ్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ ప్రభుత్వ కార్పొరేషన్ ఛైర్మన్ వంపల సురేంద్ర, టీడీపీ రాష్ట్ర మేనేజింగ్ సెక్రటరీలు దాడి రత్నాకర్, బుద్ధ నాగ జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆలయ ఛైర్మన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఆలయ హెల్ప్ కమిషనర్ ఎల్ల శ్రీధర్, ధర్మకర్తలు సురే సతీష్, దాడి రవికుమార్, పోలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్‌రావు, కంద్రేగుల రాజారావు, మజ్జి జనకీ శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగా, కొనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.

# స్వర్ణాంధ్ర ప్రదేశ్" లక్ష్యంగా 2047 విజన్

● ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా హైదరాబాద్ అభివృద్ధి ప్రస్థానం ● బంజరు భూమి నుంచి ఐటీ హబ్‌గా మారిన సైబరాబాద్ ● బిల్ గేట్స్‌తో భేటీ,మైక్రోసాఫ్ట్ ను హైదరాబాద్‌కు తీసుకువచ్చిన విశేషాలు ● పీపీపీ విధానంతో హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం గుర్తుచేసిన సీఎం ● ఐఎస్‌బి, జీనోమ్ వ్యాలీతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు ● అమరావతి, పోలవరం రాష్ట్ర భవిష్యత్తుకు జీవనాధారాలు ● చంద్రబాబు నాయుడు సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 లో కీలక ప్రసంగం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

**బంజరు భూమి నుంచి భాగ్యనగరంగా...**

1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు.

అయితే, వారిని ఒప్పించి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ ) పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు.

**ఐఎస్బీ, విమానాశ్రయం.. హైదరాబాద్‌కు కొత్త రూపు**

హైదరాబాద్‌కు ఐఎస్బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు.

మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా "బెస్ట్ ప్లస్ వన్" ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు.

**అభివృద్ధి చేసినా.. రాజకీయంగా ఎదురుదెబ్బలు**

ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు. "అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను. కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది" అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి వచ్చినా, రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. 2019లో మరోసారి ఓటమి ఎదురైందని, ఈ అనుభవాలు తనను మరింత రాటుదేల్చాయని తెలిపారు.

**విభజన తర్వాత.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా**

2024లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇప్పుడు తన ముందున్న ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునర్నిర్మించే పనిలో ఉన్నానని చెప్పారు. గత 21 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని వివరించారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో భారీ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని, కడపలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. విజన్ 2047 డ?క్యుమెంట్ సిద్ధం చేశామని, వచ్చే 15 ఏళ్ల పాటు ఏటా 15% వృద్ధి రేటు సాధించి, 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు.

**అమరావతి, పోలవరం.. ఏపీకి జీవనాధారాలు**


అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని, ఇప్పుడు మళ్లీ పనులు వేగవంతం చేశామని తెలిపారు.

"అమరావతిని హైదరాబాద్ ప్లస్ సిటీగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా నిర్మించి తీరుతా" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ మరమ్మతులు పూర్తిచేసి, వచ్చే ఏడాదికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.

**సంపద సృష్టితో పాటు.. సమాజ సేవ ముఖ్యం**

పారిశ్రామికవేత్తలు సంపద సృష్టితో పాటు సామాజిక బాధ్యతను కూడా విస్మరించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాను గతంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పి3) మోడల్‌ను ప్రోత్సహించానని, ఇప్పుడు సమాజంలోని అసమానతలను తగ్గించడానికి పి4 ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేట్ భాగస్వామ్య దాతృత్వ మోడల్) మోడల్‌ను ముందుకు తెస్తున్నానని చెప్పారు. ఎంబికె 10-20" అనే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నానని, అంటే "మార్గదర్శి-బంగారం" అని అర్థమని వివరించారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10% మంది, అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డబ్బు ఇవ్వడమే కాకుండా, వారికి మార్గనిర్దేశం చేసి చేయూతనివ్వడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు.

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతికి రాష్ట్ర పండుగ హోదా



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సమాజ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు చేపట్టిన యువగళం పాదయాత్రలో ఈ హామీ ఇచ్చిన లోకేశ్, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకుంటూ తాజా నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, ప్రతి సంవత్సరం మార్చి 23న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తగా గుర్తింపు పొందారు. విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన సేవలు విశేషం. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి అట్టడుగు వర్గాల అభివృద్ధికి పునాది వేశారు. సమాజంలో విద్యా చైతన్యం పెంపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషంగా భావిస్తున్నారు.

# ఏపీ వృద్ధిరేటు 15 శాతమే తమ లక్ష్యం

● అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతాం ● రాజధానిలో జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉంటాయి ● హైదరాబాద్ అభివృద్ధిలో తన పాత్రను గుర్తుచేసుకున్న సీఎం ● మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంపై విశేషాలు వెల్లడి ● పి.వి. నరసింహారావు ఆర్థిక సంస్కరణలతో పారిశ్రామిక దిశగా ఏపీ ప్రయాణం ● క్వాంటం, ఏఐ, డ్రోన్స్ , భవిష్యత్ టెక్నాలజీలపై దృష్టి ● గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీలో ఏపీ అగ్రస్థాన లక్ష్యం ● డిజిటల్ హెల్త్, ఏఐ సేవలతో ప్రజలకు ఆధునిక సేవలు ● ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్‌లో సీఎం చంద్రబాబు కీలక ప్రసంగం



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటును 15 శాతానికి చేర్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన 'సౌత్ ఏషియా లెర్నింగ్ మీట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా, అమరావతిని ప్రపంచంలోనే ఓ అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని, అక్కడ నివసించే వారు మిగతా వారికంటే 20 ఏళ్లు ఎక్కువ జీవించేలా అత్యుత్తమ వాతావరణం కల్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే ఏపీ రాజధానిలో జీవన ప్రమాణాలు అత్యున్నత స్థాయిలో ఉండేలా చూస్తామని చెప్పారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ నగర అభివృద్ధికి తాను చేసిన కృషిని చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "1990లలో ఇంటర్నెట్ కొత్తగా వచ్చినప్పుడు ఐటీ కంపెనీలను తీసుకురావడానికి ఎంతో శ్రమించాను. ఢిల్లీ వెళ్లి బిల్ గేట్స్‌ను కలిసి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం పెట్టాలని కోరాను. నాటి ప్రధాని వాజ్‌పేయితో చర్చించి టెలికాం సంస్కరణలు తీసుకువచ్చాం. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించాం. ట్రిపుల్ ఐటీ, నల్సార్, జీనోమ్ వ్యాలీ వంటివి నా కృషితోనే సాధ్యమయ్యాయి" అని వివరించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ.. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని, భవిష్యత్తులో ప్రపంచ డేటా సెంటర్లన్నీ భారత్‌కే వస్తాయని జోస్యం చెప్పారు. ప్రస్తుతం హార్టికల్చర్, ఆక్వాకల్చర్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉందని, గ్రీన్, సోలార్ ఎనర్జీని కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గతంలో తాము ప్రవేశపెట్టిన పీపీపీ విధానంలోనే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఎయిర్‌పోర్టులు, ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని గుర్తుచేశారు. 2019-24 మధ్య కాలంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేసిన చంద్రబాబు, ఇకపై రాష్ట్రాన్ని వేగంగా ప్రగతి పథంలో నడిపిస్తామని భరోసా ఇచ్చారు. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ టెక్నాలజీలపై విస్తృతంగా మాట్లాడారు. 1991లో అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు తీసుకువచ్చిన ఆర్థిక సంస్కరణలను సద్వినియోగం చేసుకుని వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామిక దిశగా మలిచామని ఆయన పేర్కొన్నారు. నాలెడ్జి ఎకానమీనే భవిష్యత్తుగా గుర్తించి ఐటీ రంగాన్ని ప్రోత్సహించామని, అందులో భాగంగానే సైబర్ టవర్స్ నిర్మాణం జరిగిందన్నారు. బెంగళూరు, చెన్నై వంటి నగరాలను వదిలి మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టడం అప్పటి నిర్ణయాల ఫలితమని చెప్పారు. ఐటీ అభివృద్ధితో పాటు ఐఎస్‌బీ, జీనోమ్ వ్యాలీ వంటి ప్రాజెక్టులు కూడా అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. ఫలితంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఫార్మా రంగంలో అగ్రస్థానంలో నిలిచాయని, కరోనా సమయంలో జీనోమ్ వ్యాలీ ప్రపంచానికి వ్యాక్సిన్లు అందించిందన్నారు. రాజకీయ కారణాలతో రాష్ట్ర విభజన జరిగినా, గతంలో తీసుకున్న నిర్ణయాలు తెలుగు ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచాయని తెలిపారు. అయితే 2024లో తిరిగి అధికారంలోకి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ పరిస్థితి దారుణంగా ఉందని, వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శించారు. ప్రస్తుతం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటి నుంచి క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డ్రోన్స్ వంటి టెక్నాలజీలే భవిష్యత్తు అని పేర్కొన్నారు. అందుకే రాష్ట్రంలో స్పేస్, ఎలక్ట్రానిక్స్, డ్రోన్ సిటీలను అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. విద్యుత్ రంగంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా కీలకంగా మారనున్నాయని, సుస్థిర విద్యుత్ ఉత్పత్తితో ఛార్జీలు పెంచాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ తయారీలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. తిరుమలలో ఏఐ టెక్నాలజీ వినియోగంతో దర్శనాల సామర్థ్యాన్ని 15-20 శాతం పెంచగలిగామని, ప్రసాదాల నాణ్యతను కూడా ఆధునిక ల్యాబ్‌ల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య సమాచారం కోసం డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, భవిష్యత్తులో ఏఐ డాక్టర్ సేవలు, రైతులకు ఏఐ అగ్రానమిస్ట్ సేవలు అందించనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## శెట్టిబలిజ జాతిపిత "దొమ్మేటి "కు రాష్ట్ర గౌరవం

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రముఖ సంఘసంస్కర్త, శెట్టిబలిజ జాతిపిత మహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని ప్రతి సంవత్సరం మార్చి 23న రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ. ఆర్.టి. నెం. 629 ద్వారా అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం శెట్టిబలిజ సమాజానికి గర్వకారణం. యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మరో హామీ నేడు అమలు కావడంతో సర్వత్ర హర్షధ్వనాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం అన్ని శాఖలు, జిల్లాల కలెక్టర్లు, అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు సాధించడంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేసిన కృషి ఎంతో కీలకమని శెట్టిబలిజ సంఘాలు పేర్కొన్నాయి. దొమ్మేటి వెంకటరెడ్డి గారి సేవలను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా మంత్రి సుభాష్ నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేకంగా కృషి చేయడం వల్లే ఈ నిర్ణయం సాధ్యమైందని సంఘాల నాయకులు తెలిపారు.




# అన్నదాతలకు సర్కార్ అండ

- రూ.9వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల
- 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందజేత
- పంటల మార్పిడి చేస్తే బోనస్ ఇస్తామని ప్రకటన
- తొలి విడతగా రూ.3,590 కోట్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ
- సిద్దిపేట వేదికగా నిధులు విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిది : రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని ప్రారంభించింది. దీనికి సంబంధించిన నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకుంది. సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆదివారం జరిగిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రుల సమక్షంలో సీఎం ఈ నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా రైతుల విషయంలో వెనకంజ వేయటం లేదని పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలు అభివృద్ధికి అవరోధంగా మారాయని, ఎన్ని ఇబ్బందులు ఉన్నా, రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా నిధులను మొత్తం 3 విడతల్లో పూర్తి చేస్తామని, 45 రోజుల్లో 3 విడతల్లో రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేయనున్నామని వెల్లడించారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చి, రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేసిన సీఎం, వరికి బోనస్ ఇస్తున్నామని, వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నామని వివరించారు. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు.

**పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి**

తెలంగాణ ప్రాంతం నిజాం కాలంలోనే వాణిజ్య పంటలకు ప్రసిద్ధిగా ఉండేదని గుర్తు చేసిన సీఎం, రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలని పిలుపునిచ్చారు. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించే వారని, రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల రంగారెడ్డి జిల్లా పంటల సాగు తగ్గిందన్నారు. ఫలితంగా కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోందన్న ఆయన, పంట మార్పిడి ద్వారా మాత్రమే వ్యవసాయం లాభసాటి అవుతుందని స్పష్టం చేశారు.

" సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకుని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా, ఒక్కో పంటకు ప్రసిద్ధి. తెలంగాణలో సారవంతమైన భూములున్నాయి. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 73 లక్షల మంది రైతులున్నారు. వీరందరికీ తొలి విడతలో ఒక ఎకరం వరకు సాయం అందించనున్నారు. దీనికోసం రూ.3,590 కోట్లు ఆదివారం ఆర్బీఐ ద్వారా బ్యాంకులకు, అటు నుంచి రైతులకు చేరవేయనున్నారు. అయితే ఆదివారం సెలవు కావడంతో ఈ నిధులు సోమవారం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో జమవుతాయి. రెండో విడతగా ఇరవై రోజుల అనంతరం రూ.2,650 కోట్లు, తర్వాత మూడో విడతగా రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నారు. తెలంగాణలోని మొత్తం రైతుల్లో 24.32 లక్షల మందికి ఎకరం వరకు వ్యవసాయ భూమి ఉంది. మిగిలిన 48.68 లక్షల మందికి ఎకరం కంటే ఎక్కువ వ్యవసాయ భూములు ఉన్నాయి " అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**పంటల మార్పిడి చేస్తే బోనస్**

పంటల మార్పిడిని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీనికోసం రాష్ట్రంలో అధిక కొరత, డిమాండ్ ఉన్న పంటలకు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆదివారం నర్మెటలో జరిగే రైతు ఉత్సవాల్లో కొత్త పంటలకు బోనస్పై విధాన నిర్ణయం ప్రకటించే అవకాశమున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రెండు సీజన్లలో 30 రకాల పంటలను పండిస్తున్నారు. వీటిని 2.14 కోట్ల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఇందులో 1.28 కోట్ల ఎకరాల్లో వరి, 50 లక్షల ఎకరాల్లో పత్తి ప్రధాన పంటలుగా వేస్తున్నారు. తర్వాత స్థానాల్లో మొక్కజొన్న, కందులు, సోయాబీన్ ఉన్నాయి. ప్రభుత్వం రెండేళ్లుగా సన్నవడ్లకు ప్రోత్సాహకం అందజేస్తోంది. దీనికోసం క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తోంది. దీనికి 2025-26 బడ్జెట్లో రూ.1,800 కోట్లు కేటాయించింది. ఆయిల్పామ్తో పాటు ఇతర నూనె గింజలు, మొక్కజొన్న, పసుపు, పప్పు ధాన్యాలు, వేరు శనగ పంటలకు సైతం బోనస్ ఇవ్వాలని రైతుల నుంచి డిమాండ్లు పెరగడంతో ప్రభుత్వం దానిపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే 2026-27 బడ్జెట్లో పంటల బోనస్కు మొత్తంగా రూ.3,500 కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది.

**రైతుల ఖాతాల్లోకి నిధులపై రేవంత్ ఆసక్తికర ట్వీట్**

70 లక్షల మంది రైతులకు రూ.9000 కోట్ల రైతు భరోసా నిధులు విడుదల తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతుభరోసా నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



విడుదల చేసారు. ఈ నేపథ్యంలో సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నదాత సంతోషం కోసం అన్నగా బాధ్యత తీసుకున్నానని, రైతును ధైర్యంగా సాగు మడిలో నిలబెట్టేందుకు భరోసా ఇస్తున్నానని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 70 లక్షల మంది రైతన్నల కోసం రూ.9000 కోట్ల రైతు భరోసా నిధుల విడుదలకు నేడు శ్రీకారం చుడుతున్నామని సిద్ధిపేట జిల్లా నర్మెట గ్రామ వేదికగా మరోసారి మా పాలనలో రైతే రాజు అని రుజువు చేస్తూ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు.

**చేతులు దులుపుకోవడం కాదు..**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ కర్మాగారం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా ప్రారంభం అయింది. దీనిపై కూడా సీఎం స్పందించారు. రైతులకు ఆర్థిక సాయంతో చేతులు దులుపుకోవడం కాదు.. కేవలం 17 నెలల వ్యవధిలో పామ్ ఆయిల్ పరిశ్రమ మొదలు పెట్టి, పూర్తి చేసి నేడు రైతు లోకానికి అంకితం చేస్తున్నామన్నారు. దానికి కొనసాగింపుగా రిఫైనరీ యూనిట్?కు శంకుస్థాపన కూడా చేస్తున్నామని వెల్లడించారు.

## లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి

- విద్యకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టీకరణ
- మధిర నియోజకవర్గంలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి



తెలంగాణ బ్యూరో ప్రతినిది : విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించారు. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా అభివర్ణించారు.

## కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం

- రాష్ట్రంలో ఆ పార్టీ బరితెగించింది
- దానిని నామరూపాలు లేకుండా చేస్తాం
- బీఆర్ఎస్ మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిది : కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసమని.. రాష్ట్రంలో ఆ పార్టీ బరితెగించిందని మాజీమంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. బీసీ వర్గాలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడం తప్ప చేసిందదేమీ లేదన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీల ఓట్లతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అయినప్పటికీ బడ్జెట్‌లో వృత్తి కులాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. బీసీల్లో ఎక్కువ మంది వృత్తి కులాలపై ఆధారపడి బతుకుతున్నారని తెలిపారు. ఏటా బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ అన్నారని.. ఇప్పటివరకు రూ.5 వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని ఆరోపించారు. ముదిరాజ్‌లను బీసీ ఏలో చేరుస్తామని చెప్పారని.. ఇప్పటివరకు ఏమైందో తెలియదన్నారు.బీసీలకు ఆత్మ గౌరవ భవనాలకు రూ.10 వేల కోట్ల విలువైన స్థలాలు కేసీఆర్ కేటాయించారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో విద్య, ఉద్యోగాల్లో బీసీల ప్రస్తావన లేదని.. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, నిధుల ఊసే లేకుండా పోయిందని అన్నారు. బీసీలకు కనీసం నామినేటెడ్ పదవులు సైతం ఇవ్వడం లేదన్నారు. బీసీ సబ్ ప్లాన్ ఎక్కడికి పోయిందని నిలదీశారు. ప్రజలను నట్టేట ముంచడంలో కాంగ్రెస్ పార్టీ దేశానికి రోల్ మోడల్ అని విమర్శించారు. ఫ్యూచర్ సిటీ, మూసీ ప్రక్షాళనలు ఎవరికి కావాలని.. వీటితో బీసీలకు న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని బీసీ సమాజం క్షమించదని.. భవిష్యత్తులో నామరూపాలు లేకుండా చేస్తారని హెచ్చరించారు.

## నర్మెట్ట రైతు ఉత్సవాలు విజయవంతం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ధన్యవాదాలు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో నిర్వహించిన "రైతు ఉత్సవాలు" కార్యక్రమం విజయవం తంగా నిర్వహించ బడింది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా టీజీ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం, రైతు భరోసా నిధుల విడుదలతో పాటు రిఫైనరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ చర్యలు రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుతాయని అన్నారు.రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిబద్ధత ఈ కార్యక్రమంతో మరోసారి స్పష్టమైందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతు భరోసా వంటి పథకాల ద్వారా రైతులకు స్థిరత్వం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే ప్రభుత్వ విధానాలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగానికి మేలు చేసే ఈ కార్యక్రమాలు మరింత విస్తరించి ప్రతి రైతు కుటుంబానికి లబ్ధి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేసిన సంబంధిత శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, రైతులకు మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం, దేహదారుఢ్యం

**గవర్నర్ శివప్రసాద్ శుక్లా**




భువనగిరి: క్రీడలు వ్యక్తిగత ప్రతిష్ఠతో పాటు దేశ ప్రతిష్ఠను కూడా పెంచుతాయని తెలంగాణ గవర్నర్ శివప్రసాద్ శుక్లా అన్నారు. భువనగిరి పార్లమెంటు స్థాయిలో 'ప్రధాని ఖేల్ మహోత్సవ్' బహుమతి ప్రదానోత్సవం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఖేలో ఇండియా కార్యక్రమాలు దేశ యువతలో స్ఫూర్తి నింపుతాయని తెలిపారు. కేంద్రమంత్రి బి.ఎల్. వర్మ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించడంతోపాటు మణిపుర్‌లో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేసిన ఘనత ఎన్డీయే ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.



## నర్మెట్టలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభం

**రైతు సంక్షేమానికి కొత్త దారులు : మంత్రి పొన్నం ప్రభాకర్**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సిద్దిపేట జిల్లా నర్మెటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం, రిఫైనరీ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన రైతు ఉత్సవాల సభలో రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గుజరాత్‌లో పాల ఉత్పత్తి రంగంలో వర్గీస్ కురియన్ చేసిన సేవల మాదిరిగా, తెలంగాణలో ఆయిల్ ఉత్పత్తి రంగంలో తుమ్మల నాగేశ్వరరావు రైతాంగానికి "ఆయిల్ ఫామ్ కురియన్"గా నిలుస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల రైతులను అశ్వరావుపేటకు తీసుకెళ్లి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కల్పించామని తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగుకు ప్రకృతి, వాతావరణ ఇబ్బందులు పెద్దగా ఉండవని, దాదాపు అన్ని రకాల భూముల్లో సాగు చేయవచ్చని మంత్రి వివరించారు. ఈ పంట సాగు చేసిన రైతులకు ఆయిల్ ఫెడ్ ద్వారా ప్రతి మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

10 ఎకరాల భూమి ఉన్న రైతులు కనీసం 8 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు. మొదటి మూడు సంవత్సరాల్లో పంట నష్టం లేకుండా అంతర పంటలు వేసుకునే అవకాశం ఉందని వివరించారు. నర్మెటలో ఏర్పాటు చేసిన ఈ ఫ్యాక్టరీలో గంటకు 30 టన్నుల నుండి 120 టన్నుల వరకు క్రషింగ్ సామర్థ్యం ఉందని తెలిపారు.

ఆదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు తమ ఉత్పత్తిని నర్మెట ఫ్యాక్టరీకి తీసుకురావాలని కోరారు. రైతులు పంటల మార్పిడిలో ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. "ఇది రైతు రాజ్యం, రైతు సంక్షేమ రాజ్యం. రైతుల అభివృద్ధి కోసం కృషి చేసే ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో బిల్డింగ్ రూల్స్‌లో పెను మార్పులు

- తెలంగాణలో అమల్లోకి కొత్త రూల్..
- టీడీఆర్ వినియోగంపై కొత్త జీవో విడుదల!
- బిల్డింగ్ రూల్స్‌లో సవరణలు చేస్తూ సర్కార్ నిర్ణయం
- ఈ మేరకు జీవో నం. 95 విడుదల
- 21 మీటర్ల పైబడినవే హై-రైజ్ భవనాలు.. అదనపు అంతస్తులకు కొత్త నిబంధనలు

తెలంగాణ బ్యూరో ప్రతినిది : తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిర్మాణ రంగాన్ని మరింత క్రమబద్ధీకరించేందుకు, రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం బిల్డింగ్ రూల్స్‌లో పెను మార్పులు చేసింది. ఇందులో భాగంగా 'తెలంగాణ బిల్డింగ్ రూల్స్ - 2012'కు కీలక సవరణలు చేస్తూ

జీఓ నెంబర్ .95ను విడుదల చేసింది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ పేరుతో వెలువడిన ఈ జీవోలో టీడీఆర్ వినియోగం, హై-రైజ్ భవనాల గుర్తింపు, సెట్‌బ్యాక్ సడలింపులపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

**హై-రైజ్ భవనాల కొత్త నిర్వచనం**

ఇకపై 21 మీటర్లు, అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న భవనాలను మాత్రమే 'హై-రైజ్' (ఎఅస్త్రప్త-=అంవ) భవనాలుగా పరిగణిస్తారు. అయితే, పారిశ్రామిక భవనాల్లో ఉండే చిమ్నీలు, కూలింగ్ టవర్లు, బాయిలర్ రూములు, లిఫ్ట్ మెషిన్ రూములు, వాటర్ ట్యాంకులు, ఇతర నిర్మాణ ఫీచర్లను ఈ ఎత్తు లెక్కలోకి తీసుకోరు.

**టీడీఆర్ వినియోగంపై కఠిన నిబంధనలు**

చిన్న ప్లాట్లకు నిబంధన: 750 చ.మీ నుండి 2000 చ.మీ మధ్య ఉండే ప్లాట్లలో 18 మీటర్ల నుండి 21 మీటర్ల ఎత్తు వరకు భవనాలు నిర్మించాలంటే టీడీఆర్ వినియోగం తప్పనిసరి. భారీ భవనాలపై లోడింగ్: లి 10 అంతస్తుల నుండి 20 అంతస్తుల లోపు ఉండే భవనాలకు 10 అంతస్తుల పైబడిన బిల్ట్-అప్ ఏరియాపై 3 శాతం టీడీఆర్ లోడింగ్ ఉండాలి.20 అంతస్తుల పైబడిన భవనాలకు 20 అంతస్తుల పైబడిన ఏరియాపై 5 శాతం టీడీఆర్ వినియోగించాల్సి ఉంటుంది.బిల్డింగ్ పర్మిషన్ సమయంలోనే 50 శాతం టీడీఆర్ సమర్పించాలి. మిగిలిన 50 శాతాన్ని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ాజ) పొందే ముందు సమర్పించడం తప్పనిసరి.

**అదనపు అంతస్తులకు వెసులుబాటు**

2000 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న ప్లాట్లలో రోడ్డు వెడల్పును బట్టి అదనపు అంతస్తుల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 40 ఫీట్ల రోడ్డు: 3 అదనపు అంతస్తుల వరకు అనుమతి. 60 ఫీట్ల రోడ్డు: 4 అదనపు అంతస్తుల వరకు అనుమతి. 80 ఫీట్ల రోడ్డు: 5 అదనపు అంతస్తుల వరకు అనుమతి.




( ఇవి ఫైర్, ఎయిర్‌పోర్ట్, ఇతర నిబంధనలకు లోబడి ఉండాలి).


**సెట్‌బ్యాక్ సడలింపులు, ఇతర మార్పులు**

హై-రైజ్ భవనాల్లో టీడీఆర్ వినియోగం ద్వారా అనుమతించబడిన సెట్‌బ్యాక్స్‌లో 10 శాతం వరకు రిలాక్సేషన్ పొందే అవకాశం కల్పించారు. అయితే, భవనం చుట్టూ కనీసం 7 మీటర్ల సెట్‌బ్యాక్ ఉండాలనే నిబంధనను కచ్చితంగా పాటించాలి. ఒకవేళ మాస్టర్ ప్లాన్ రోడ్లను మార్చినప్పుడు, తొలగించినప్పుడు, దరఖాస్తుదారులు వర్తించే కన్వర్షన్ ఛార్జీలు చెల్లించడం, దానికి సమానమైన టీడీఆర్‌ను సమర్పించే వెసులుబాటు కల్పించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నగరంలో నిలువు అభివృద్ధి పెరుగుతుందని, అలాగే పారదర్శకమైన భవన నిర్మాణ ప్రక్రియకు వీలు కలుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త నిబంధనలు తక్షణమే అమలులోకి రానున్నాయి.

## హరీశ్ రావును ఓడిస్తే మంత్రి పదవి

- కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ బంపరాఫర్
- బీఆర్ఎస్‌పై టార్గెట్ చేసిన సీఎం
- వచ్చే ఎన్నికల్లో మేము గెలవడం ఖాయం అని వ్యాఖ్య

తెలంగాణ బ్యూరో ప్రతినిది : 2029లోనూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని సిద్దిపేటలో గెలిచి ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన రైతుఉత్సవాల సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్, హరీశ్ రావు టార్గెట్?గా సంచలన వ్యాఖ్యలు చేశారు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ పోటీ పడింది. కానీ ప్రజలు బీఆర్ఎస్?కు అధికారం ఇచ్చారు. 2023లో మాకు అధికారం ఇచ్చారు. 2029 మళ్లీ మాకే అధికారం ఇవ్వబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.



**ఒక్కసారి అవకాశం ఇవ్వండి**

సిద్దిపేటను1984 నుంచి 2029 ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని సీఎం అన్నారు. మార్పు చేసి చూస్తే మంచి జరుగుతుందో మీరే చూడాలన్నారు. మల్లన్నసాగర్, ఏటిగడ్డకిష్టాపూర్ వంటి సమస్యలు వచ్చిన నాడు మేము నిలబడ్డామని ఈ ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్ వ్యవహరించినట్లు మేము వ్యవహరించడం లేదన్నారు. నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామన్నారు. మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం, ప్రజల మేలు కోసం మాట్లాడాలి. కానీ ఏమి జరగవద్దు వీళ్లను ఏమీ చేయనివ్వొద్దు అంటే అది ప్రజల పట్ల పగతో వ్యవహరించినట్లేనన్నారు. ప్రతిపక్షం బాధ్యత ఇది కాదన్నారు. అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామన్నారు.

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుతో భిన్నాభిప్రాయాలు**

ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత అభివృద్ధిపైనే నా దృష్టి అని సీఎం చెప్పారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కానీ వారి నియోజకవర్గాల్లో కూడా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ మా నిజాయితీ నిరూపించుకున్నామన్నారు. నర్మెట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు నేను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయి. కావాలనుకుంటే నేను ఈ ఫ్యాక్టరీని కొడంగల్ కు తీసుకువెళ్లకపోయేవాడినా? కానీ ఇక్కడి రైతుల కోసం ఇక్కడే నిర్మించాం. ఆ తర్వాతే తన నియోజకవర్గానికి ఒకటి ఇవ్వమని మంత్రులను కోరుతున్నానని చెప్పారు. నేను వివక్ష చూపడంలేదన్నారు. వివక్ష గురించి మాట్లాడితే 2014 నుంచి 2023 వరకు కొడంగల్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చారు? మేమొచ్చాక ఈ ప్రాంతానికి నేను ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామన్నారు. వివక్ష మా ఇంట వంట లేదన్నారు. బీఆర్ఎస్ నేతలను చూసి చూసి ప్రజలను వేయమన్నారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం మేము పని చేయామన్నారు. నాకు వ్యవసాయం తెలుసని చీడపురుగులకు ఏ మందు వేయాలో తనకు బాగా తెలుసన్నారు.

## ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ ప్రైవేటు బిల్లు

- శుక్రవారం శాసనసభలో ప్రవేశపెడతాం
- కాంగ్రెస్ ప్రభుత్వ హామీలే కనుక మద్దతివ్వాలి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




తెలంగాణ బ్యూరో ప్రతినిది : "ఆరు గ్యారంటీలకు గానూ మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన అరహామీ తప్ప ఏమీ అమలు కాలేదు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే సీఎం సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయింది. ఈ నేపథ్యంలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోరుతూ వచ్చే శుక్రవారం శాసనసభలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించాం. అందుకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నాం. కాంగ్రెస్ హామీ ఇచ్చిన అంశమే కాబట్టి ఆ పార్టీ కూడా బిల్లుకు మద్దతివ్వాలి" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం పార్టీ సీనియర్ నేతలు, న్యాయ నిపుణులతో కేటీఆర్ సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ సీనియర్ నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. 2023 డిసెంబరు 7న సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన రోజు ఆరు గ్యారంటీలకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేస్తున్నట్లు ప్రకటించిన వీడియోను, అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంలో గ్యారంటీలకు చట్టబద్ధత అంశానికి సంబంధించి మాట్లాడిన వీడియోను కేటీఆర్ ప్రదర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "1986లో సీఎంగా ఎన్టీఆర్ ఉన్న సమయంలో అప్పటి భాజపా శాసనసభాపక్ష నేత విద్యాసాగర్‌రావు శాసనసభలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టారు. అప్పటి ప్రభుత్వం బిల్లును ఆహ్వానించి ఆమోదించింది. ప్రతిపక్షంగా మేం బిల్లు ప్రవేశపెడుతున్నాం. భాజపా వ్యతిరేకించినా ఇబ్బందేమీ ఉండదు. ప్రైవేటు మెంబర్ బిల్లుకు ప్రభుత్వం సహకరించాలి. మహాలక్ష్మి, చేయూత, రైతుభరోసా, కౌలు రైతులకు సహాయం, విద్యాభరోసా వంటి హామీలు ఏమయ్యాయి" అని కేటీఆర్ ప్రశ్నించారు.

**సీఎం సంతకం పెట్టిన ఫైల్ ఏమైంది?** "ప్రభుత్వం ఏర్పడి సుమారు 840 రోజులు గడిచాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టింది. శాసనసభలో ఆరు గ్యారంటీల బిల్లుకు చట్టబద్ధత వస్తే 72 లక్షల మంది రైతులకు డబ్బులు వస్తాయి. పంట బోనస్ బోగస్ కాకుండా ఉంటుంది. ఈ చట్టం వస్తే ఆటో డెబిట్ ద్వారా లబ్ధిదారులకు డబ్బులు వస్తాయి.

# బిజినెస్

## మీ పేరుపై 'నకిలీ సిమ్ కార్డ్స్'!

**సింపుల్‌గా గుర్తించి బ్లాక్ చేయండి!**



నేటి డిజిటల్ యుగంలో రోజురోజుకూ సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇదే క్రమంలో కొందరు మోసగాళ్లు జనాలకు తెలియకుండానే నకిలీ సిమ్ కార్డ్స్ సృష్టిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ పెద్దమొత్తంలో డబ్బులు కాజేస్తున్నారు. అందుకే, ఫేక్ సిమ్ కార్డ్స్ విషయంలో అప్రమత్తంగా ఉండడం చాలా అవసరమంటున్నారు నిపుణులు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి రావొచ్చంటున్నారు. మరి, ఇంతకీ మీ ఆధార్ కార్డు మీద ఎన్ని సిమ్ కార్డ్స్ ఉన్నాయో ఎలా తెలుసుకోవాలి? నకిలీ సిమ్ కార్డులను గుర్తించడమెలాగో తెలుసుకుం దాం.

**మీ పేరుపై ఉన్న సిమ్ కార్డ్స్**

కేంద్ర ప్రభుత్వం మన పేరు మీద ఎన్ని సిమ్ కార్డ్స్ ఉన్నాయి? వాటిలో ఏమైనా ఇల్లీగల్ సిమ్ కార్డ్స్ ఉన్నాయా? అని గుర్తించేందుకు టాఫ్‌కాప్ "సంచార్ సాథి" అనే వెబ్‌సైట్‌ను తీసుకొచ్చింది. ఇందుకోసం ముందుగా మీ మొబైల్‌లో గూగుల్ బ్రౌజర్‌లోకి వెళ్లి సెర్చ్ బార్‌లో ' "టిఏఎఫ్ సిఓపి" సంచార్ సాథీ అని ఎంటర్ చేసి సెర్చ్‌పై నొక్కండి. అప్పుడు ఒక కొత్త పేజీ ఓపెన్ అవుతుంది. అందులో "టిఏఎఫ్ సిఓపి" అనే ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ అనే మరో కొత్త పేజీ ఓపెన్ అవుతుంది.

నెక్ట్స్ కొద్దిగా కిందకు స్క్రోల్ చేస్తే మీ ఫోన్ నంబర్ అడుగుతుంది. అప్పుడు మీరు యూజ్ చేస్తున్న మొబైల్ నంబర్‌ను అక్కడ నమోదు చేయాలి. ఆ తర్వాత స్క్రీన్‌పై కనిపిస్తున్న క్యాప్చా కోడ్‌ను ఎంటర్ చేసి కింద కనిపించే ' వాల్యూడేట్ క్యాప్టచ ' అనే ఆప్షన్‌పై నొక్కాలి. అప్పుడు మీరు ఎంటర్ చేసిన ఫోన్ నంబర్‌కు ఒక ఓటిపి వస్తుంది. దాన్ని అక్కడ నమోదు చేసి "లాగిన్ "పై క్లిక్ చేయాలి. అనంతరం మీ పేరు మీద ఎన్ని ఫోన్ నంబర్స్ రిజిస్టర్ అయి ఉన్నాయో అవన్నీ అక్కడ కనిపిస్తాయి. ఇలా సింపుల్‌గా మీ పేరుపై ఎన్ని సిమ్ కార్డ్స్ ఉన్నాయో ఈజీగా తెలుసుకోవచ్చు.

**ఫేక్ సిమ్ కార్డ్స్ ఎలా గుర్తించాలంటే?**

సంచార్ సాథి వెబ్‌సైట్‌లో పైన చెప్పిన ప్రాసెస్‌లో మీ పేరుపై ఉన్న సిమ్ కార్డ్స్ సంఖ్య తెలుసుకుంటారు. అందులో మీరు వాడుతున్నవి కాకుండా ఏదైనా కొత్త నంబర్ కనిపిస్తే దాన్ని ఫేక్ సిమ్ కార్డ్‌గా గుర్తించాలంటున్నారు నిపుణులు.

ఒకవేళ మీ ఆధార్‌పై ఎవరైనా ఎక్స్‌ట్రా సిమ్ కార్డ్ తీసుకున్నట్లు అనుమానం వస్తే వెంటనే సింపుల్‌గా ఇలా బ్లాక్ చేయండని సూచిస్తున్నారు.

సిమ్ కార్డ్స్ సంఖ్య డిస్‌ప్లేలో కనిపిస్తున్నప్పుడు వాటి పక్కన "నాట్‌మైనెంబర్ , నాట్ రిక్వైర్డ్ , రిక్వైర్డ్" అనే 3 ఆప్షన్లు ఉంటాయి. మీరు ఏదైతే నకిలీ సిమ్ కార్డ్‌గా భావిస్తున్నారో దాన్ని పక్కన ఉన్న చెక్ బాక్స్‌లో రైట్ టిక్ చేసి, ఆపై "నాట్‌మైనెంబర్ " అనే ఆప్షన్ మీద క్లిక్ చేయాలి. అనంతరం కింద కనిపిస్తున్న "రిపోర్ట్ " అనే ఆప్షన్‌పై క్లిక్ చేసి ఫిర్యాదు చేస్తే సరిపోతుంది. మీరు రిపోర్ట్ చేసిన తర్వాత ప్రభుత్వాధికారులు ఆ నంబర్‌ను వెరిఫై చేసి బ్లాక్ చేస్తారు.

అంతే, మీ పేరుపై ఉన్న ఎక్స్‌ట్రా ఇల్లీగల్ నంబర్ సింపుల్‌గా బ్లాక్ అయిపోతుంది.

అవసరం లేని నంబర్ డిస్‌కనెక్ట్ చేయండిలా..

ఒకవేళ మీకు ఇకపై అవసరం లేని సిమ్ కార్డ్ ఏదైనా ఉంటే దాన్ని సింపుల్‌గా ఇలా డిస్‌కనెక్ట్ చేయండని చెబుతున్నారు. ఇందుకోసం మీరు వద్దనుకుంటున్న మొబైల్ నంబర్ పక్కన కనిపించే "నాట్ రిక్వైర్డ్ " అనే ఆప్షన్‌పై క్లిక్ చేసి రిపోర్ట్ చేయాలి. అదే మీ పేరుపై, మీకు అవసరమైన సిమ్ కార్డులు మాత్రమే ఉంటే అప్పుడు రిక్వైర్డ్‌పై క్లిక్ చేసినా చాలు. లేదంటే క్లిక్ చేయకపోయినా ఏం ఫర్వాలేదు.

మరి, లేట్ చేయకుండా ఇప్పుడే మీ పేరుపై ఎన్ని సిమ్ కార్డ్స్ ఉన్నాయో సింపుల్‌గా ఇలా తెలుసుకోండని సూచిస్తున్నారు నిపుణులు. మీకు తెలియకుండా మీ పేరుపై ఉన్న ఇల్లీగల్ నంబర్‌ను గుర్తించి బ్లాక్ చేయండి. ఫలితంగా సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడొచ్చంటున్నారు.

ఇక్కడ చెప్పిన ప్రాసెస్ కేవలం మీ పేరుపై ఎన్ని సిమ్ కార్డ్స్ రిజిస్టర్ అయ్యాయో తెలుసుకోవడానికి మాత్రమే కాకుండా మొబైల్ ఎవరైనా చోరీ చేసినా, పోగొట్టుకున్నా మీ సిమ్ కార్డులను ఇలా బ్లాక్ చేసుకోవచ్చంటున్నారు.

**రూపాయి పడిపోవడానికి**

## 5 ప్రధాన కారణాలు



భారత రూపాయి ఫాల్స్: మధ్యప్రాచ్యంలో యుద్ధంపై ఆందోళనల నేపథ్యంలో రూపాయి విలువ వేగంగా పడిపోతోంది. శుక్రవారం, డాలర్‌తో తాజా 94కు చేరుకుంది. గత నాలుగేళ్లలో రూపాయి ఒకే రోజులో అత్యంత భారీగా పతనమైంది. రూపాయి 108 పైసలు పడిపోయి 93.71కి చేరింది. తొలిసారిగా 93 మార్కును దాటింది. మార్చి నెల భారత కరెన్సీకి చాలా కష్టతరమైన నెలగా నిలిచింది. నెల ప్రారంభం నుంచి కరెన్సీ 266 పైసలు, అంటే దాదాపు 2% మేర క్షీణించింది. ఇటీవలి చరిత్రలో ఇదే అతిపెద్ద పతనం. ఈ నేపథ్యంలో నిపుణులు ఇప్పుడు రూపాయి గురించి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రూపాయి 100 మార్కుకు పడిపోతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు.. రూపాయి అస్తవ్యస్తంగా పడిపోకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చర్యలు తీసుకుంటోంది. ప్రభుత్వ బ్యాంకుల ద్వారా మార్కెట్‌ను విక్రయించడంతో పాటు, విదే శీలలో ఫార్వర్డ్ కాంట్రాక్టులు, నాన్-డెలివరబుల్ ఫార్వర్డ్‌లు (ఎన్‌డిఎఫ్‌లు)లను కేంద్ర బ్యాంకు విస్తృతంగా ఉపయోగించింది. కరెన్సీకి మద్దతుగా ఆర్‌బీఐమార్చి నెలలో 15 బిలియన్ డాలర్లు విక్రయించినట్లుఅంచనా. అయితే, కేంద్ర బ్యాంకు వ్యూహం విస్తృత స్థూలఆర్థిక స్థిరత్వాన్నికాపాడుకోవడంపై దృష్టి సారించినట్లు చూపబడింది. ఇప్పుడురూపాయి పడిపోవడానికిగలుకారణాల పరిశీలిస్తే...

1.విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ (విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ): విదేశీ పెట్టుబడిదారులు మార్చి నెలలో భారతీయ స్టాక్ మార్కెట్ నుంచి సుమారు 80,000 కోట్ల రూపాయలను వెనక్కి తీసుకున్నారు. దీంతో డాలర్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. ఒక్కసారిగా రూపాయి విలువ తగ్గింది.

2. ముడి చమురు ధరల పెరుగుదల (ముడి చమురు ధరల పెరుగుదల): మిడిల్ ఈస్ట్‌లో యుద్ధం రోజుకూ పెరుగుతోంది. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధర రికార్డు స్థాయిలో బ్యారెల్‌కు 156 డాలర్లకు చేరింది. భారత్ తన అవసరాల కోసం 88% చమురును దిగుమతి చేసుకుంటుంది. దీనివల్ల దేశంపై ఆర్థిక భారం పెరిగి రూపాయిపై ఒత్తిడి పడింది.

3. సురక్షిత పెట్టుబడిగా డాలర్ (సురక్షిత పెట్టుబడిగా డాలర్): ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య నెలకొన్న ఉద్రిక్తతల వల్ల పెట్టుబడిదారుల రిస్క్ తీసుకోవడం లేదు. సురక్షితమైన ఆప్షన్ అయిన అమెరికన్ డాలర్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇది రూపాయి పతనానికి కారణం.

4. కరెంట్ అకౌంట్ లోటు : యుద్ధం కారణంగా ఇంధన ధరలు పెరగడం, బలహీనమైన వాణిజ్య కారణంగా దేశపు 'కరెంట్ అకౌంట్ లోటు' భారీగా పెరుగుతుందనే భయం రూపాయిని బలహీనపరిచింది.

5. ఆర్బీఐ (పరిమిత జోక్యం): ఆర్థిక వృద్ధి ప్రాధాన్యతల దృష్ట్యా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన విదేశీ మారకాలను కాపాడుకోవడానికి మార్కెట్‌లో పెద్దగా జోక్యం చేసుకోలేదు. దీనివల్ల మార్కెట్ శక్తుల ప్రభావంతో రూపాయి విలువ మరింత పడిపోయింది.

## ఐడీబీఐ బ్యాంక్ విక్రయానికి బ్రేక్..

ఐడీబీఐ బ్యాంక్‌లో వాటా విక్రయ ప్రక్రియకు బ్రేక్ పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడింది. దీంతో ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో పబ్లిక్ షేర్ హోల్డింగ్‌ను పెంచేందుకు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఐడీబీఐ పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 5.29 శాతం మాత్రమే ఉంది. ఈ మొత్తాన్ని పెంచడం ద్వారా మెరుగైన వాల్యూయేషన్‌ను పెంచవచ్చన్నది ప్రభుత్వ ఆలోచనగా ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఐడీబీఐలో ఎల్‌ఐసీకి 49.24 శాతం, ప్రభుత్వానికి 45.48 శాతం చొప్పున వాటా ఉంది. కేంద్రం, ఎల్‌ఐసీ కలిసి 60.72 శాతం వాటా విక్రయించేందుకు బిడ్లు ఆహ్వానించాయి. అయితే, రిజర్వ్ ధర కంటే తక్కువ ధర రావడంతో ప్రభుత్వం విక్రయ ప్రణాళికలను తాత్కాలికంగా పక్కనపెట్టింది. తక్కువ ఫ్రీఫ్లోట్ (పబ్లిక్ షేర్ హోల్డింగ్) వల్ల ఫెయిర్ మార్కెట్ వాల్యూ పొందడం కష్టమని గ్రహించిన ప్రభుత్వం.. 10 లేదా 15 శాతం మేర వాటా విక్రయించడం వల్ల మెరుగైన మార్కెట్ ప్రైస్‌ను కనుగొనవచ్చని భావిస్తోంది. ఒకటి, రెండు దశల్లో వాటాల విక్రయం అనంతరం వ్యూహాత్మక వాటాల విక్రయం చేపట్టాలన్నది ప్రభుత్వ యోచనగా ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

## కేవలం రూ 450 లకే సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్

**ప్రారంభించిన ఆల్కెమ్ లాబొరేటరీస్ లిమిటెడ్**




ముంబై, :ఆల్కెమ్ లాబొరేటరీస్ లిమిటెడ్ ( ఆల్కెమ్, "ఆల్కెమ్" మరియు దాని అనుబంధ సంస్థలు) భారతదేశంలో సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్‌ను "సెమాసైజ్", "ఒబెసెమా" మరియు "హెపాగ్లైడ్"అనే బ్రాండ్ పేర్లతో విడుదల చేసినట్లు ప్రకటించింది.ెమాగ్లుటైడ్‌ను వారానికి ఒకసారి, చర్మం కింద రూపంలో వినియోగిస్తారు.ఆల్కెమ్తన సెమాగ్లుటైడ్ ప్రీ-ఫిల్డ్ డిస్పోజబుల్ ఇంజెక్షన్ పెన్‌ను నెలకు ₹1,800 ప్రారంభ ధరకు విడుదల చేసింది, అంటే వారానికి సుమారు ₹450 ఖర్చవుతుంది.ఈ అందుబాటు ధర విధానం ద్వారా, చికిత్స ప్రారంభానికి ఉన్న అడ్డంకులను తగ్గించి, భారత్‌లో మరింత మందికి ఈ థెరపీ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా సంస్థ ముందుకు సాగుతోంది. ఆల్కెమ్, భారతదేశంలో నిర్వహించిన తన ఫేజ్ 3 క్లినికల్ ట్రయల్స్ సమీక్ష అనంతరం, టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ మరియు ఆహారప్రణాళికమరియు వ్యాయామంకు అనుబంధంగా, దీర్ఘకాలిక బరువు నియంత్రణ కోసం సెమాగ్లుటైడ్ తయారీ మరియు మార్కెటింగ్‌కు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా (డి.సి.జి.ఐ.)నుండి అనుమతి పొం దింది.సెమాగ్లుటైడ్ ఒక ప్రిస్క్రిప్షన్ ఔషధం కావున, ఇది తగిన వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే వినియోగించాలి.డిస్పోజబుల్ పెన్‌తో పాటు, ఎక్కువ మెంటెనెన్స్ డోసుల కోసం సెమాగ్లుటైడ్ వినియోగానికి ఆల్కెమ్ రీ యూజబుల్ ఇంజెక్షన్ పెన్‌ను కూడా అంది స్తోం ది.ఈ రీయూజబుల్ పెన్ ద్వారా, ప్రతి సారి కొత్త డిస్పోజబుల్ పెన్ కొనుగోలు చేయా ల్సిన అవసరం లేకుండా, రోగులు కేవలం మెడికేషన్ కార్ట్రిడ్జ్‌ను మాత్రమే మార్చుకోవచ్చు. దీని వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా, చికిత్సను నిరంతరం కొనసాగించడంలో కూడా మెరుగుదల కలుగుతుంది.ఈ ఆవిష్కరణ పై స్పందిస్తూ డాక్టర్ వికాస్ గుప్తా, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఆల్కెమ్,"దీర్ఘకాలిక ప్రభావాన్ని సృష్టించాలంటే వైద్య రంగంలో పురోగతులు ప్రజలకు వాస్తవంగా అందుబాటులోకి రావాలి అని మేము నమ్ముతున్నాము. మా స్వదేశీంగా అభివృద్ధి చేసిన సెమాగ్లుటైడ్ప్రారంభంతో, అధిక నాణ్యతతో కూడిన మరియు అందుబాటులో ఉండే చికిత్సా ఎంపికను మార్కెట్‌లోకి తీసుకు వస్తున్నాము. దీని ద్వారా ఆరోగ్య సేవల నిపుణులు మరింత మంది అర్హులైన రోగులకు ఈ చికిత్సను అందించగలరు.మా బలమైన పంపిణీ నెట్‌వర్క్ మరియు వినియోగదారులకు అనుకూలమైన పరికరాల ద్వారా, ఈ ఉత్పత్తిని మరింత విస్తృత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం లో మేము సహకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము"అని అన్నారు.

## ఫియర్లెస్ క్యు.డబ్ల్యు.డి. 75తో హరీర్.ఈవీ




ఇప్పుడు వినియోగదారులు భారతదేశంలో తయారైన అత్యంత శక్తివంతమైన ఎస్ యువి అసమానమైన సూపర్‌కార్ తరహా పనితీరు మరియు ఎక్కడికైనా వెళ్లగలిగే ఆఫ్-రోడ్ సామర్థ్యాన్ని₹26.49 లక్షల ప్రారంభ ధర తో తీసుకువచ్చింది, భారతదేశంలో అతిపెద్ద 4-వీలర్‌ఈవీ తయారీ సంస్థ టాటా,ఈవీ ఇది అందించే సూపర్‌కార్ తరహా అసమాన పనితీరు)తో పాటు, డ్యూయల్-మోటర్ క్వాడ్ వీల్ డ్రైవ్ (క్యు.డబ్ల్యు.డి.) సౌకర్యంతో ఎక్కడికైనా వెళ్లగలిగే ఆఫ్-రోడ్ సామర్థ్యాన్ని మరింత అందుబాటులో ఉంచింది. ఇది ఫియర్ లెస్ం క్యూడబ్ల్యు డి 75, 504 ఎన్ ఎం టార్క్‌ను అందిస్తూ, 0--100 కిలో మీటర్- అవర్ వేగాన్ని కేవలం 6.3 సెకన్లలో సాధిస్తుంది. టాటా ప్యాసెంజర్ ఎలెక్ట్రిక్ మొబిలిటీ, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, వివేక్ శ్రీవత్స, మాట్లాడుతూ, "మా వినియోగదారుల నుంచి హరీర్.ఈవీ కు లభిస్తున్న ఆదరణను చూసి మేము ఎంతో ఆనందిస్తున్నాం. కేవలం 6 నెలల్లోనే 13,000కి పైగా ఎఈ వాహనాలను డెలివర్ చేయడం ద్వారా, దాని సామర్థ్యం మరియు అవకాశాలు వినియోగదారుల్లో గట్టి ఆసక్తిని రేకెత్తించాయి. అద్భుత పనితీరు కలిగిన ఎస్‌యువి లను ఆకర్షణీయంగా మాత్రమే కాకుండా అందుబాటులోకి కూడా తీసుకువస్తున్నామనే విషయానికి ఉత్తమ ఉదాహరణగా నిలుస్తోంది. ఇప్పుడు, డ్యూయల్-మోటర్ క్వాడ్ వీల్ డ్రైవ్ సాంకేతికతను ఫియర్ లెస్ పర్సోనాలో పరిచయం చేయడంతో డిలీట్-ఇంపాజిబుల్" అనుభవానికి ఆహ్వానించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాం" అని అన్నారు.

## జైడస్ నుంచి సెమా గ్లుటైడ్ ఇంజెక్షన్ విడుదల




అహ్మదాబాద్,: ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చే గ్లోబల్ లైఫ్‌సైన్సెస్ కంపెనీ అయిన జైడస్ లైఫ్‌సైన్సెస్ లిమిటెడ్ (దాని అనుబంధ సంస్థలతో సహా, ఇకపై "జైడస్"గా పిలవబడుతుంది), భారతదేశంలో పేటెంట్ గడువు ముగిసిన తర్వాత, సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్‌ను -- సెమాగ్యాన్ టిఎం,ా మషేమా టిఅఎం ివీ మరియు అర్టర్మీ టిఎం అనే బ్రాండ్ పేర్లతో విడుదల చేసింది. టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ మరియు ఊబకాయం రెండింటి చికిత్స కోసం సెమాగ్లుటైడ్ ఇంజెక్షన్ తయారీ మరియు మార్కెటింగ్ కు డ్రగ్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియా గతంలోనే తన ఆమోదాన్ని అందించింది. ఈ చికిత్సకు సగటు నెలవారీ ఖర్చు సుమారుగా రూ. 2,200 ఉంటుంది.

డయాబెటిస్ మరియు ఊబకాయం నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన ఆరోగ్య సవాళ్లలో ఉన్నాయి.2 పెరుగుతున్న ఈ ప్రజారోగ్య సమస్యను పరిష్కరించడంలో జిఎల్‌పి -1 ఆధారిత చికిత్సలు కీలక పాత్ర పోషించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ ప్రకారం, భారతదేశంలో 8.9 కోట్ల మంది వయోజనులు మధుమేహంతో జీవిస్తున్నారు, ఇది దేశంలోని వయోజన జనాభాలో 10.5 శాతం. అదే సమయంలో, అన్ని వయసుల వారిలో ఊబకాయం వేగంగా పెరుగుతోంది. పెద్దలలో, స్థూలకాయం వ్యాప్తి మహిళల్లో 91 శాతం మేర పెరిగి (12.6 శాతం నుండి 24.0 శాతానికి), పురుషుల్లో 146 శాతం మేర పెరిగింది (9.3 శాతం నుండి 22.9 శాతానికి). ఈ పోకడలు దేశంలో విస్తరిస్తున్న ఆరోగ్య సంక్షోభాన్ని సూచిస్తున్నాయి.

## మార్చి31 వరకు బిఎస్ఎన్ఎల్ ప్రత్యేక ఆఫర్




దేశ ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ అయిన బీఎస్ఎన్ఎల్, కొంత కాలంగా వరుసగా కొత్త డేటా ఆఫర్లను అందిస్తోంది. ఈ క్రమంలోనే, ఆ సంస్థ ఇప్పుడు తన ప్రజాదరణ పొందిన రూ. 485 ప్రీపెయిడ్ ప్లాన్‌ను అప్‌డేట్ చేసింది. అవును, ఈ ప్లాన్ ఇప్పుడు మరింత డేటాను అందిస్తుంది. ఈ కొత్త మార్పుతో, తక్కువ ధరకే ఎక్కువ ఇంటర్నెట్ కోరుకునే వినియోగదారులకు ఈ ప్లాన్ మరింత మెరుగ్గా మారింది. బిఎస్ఎన్ ఎల్ రూ. 485 ప్లాన్ గతంలో రోజుకు 2జిబి డేటాను అందించేది, కానీ ఇప్పుడు ఆ కంపెనీ దానికి బదులుగా 2.5 జిబి అందిస్తోంది. అంటే, మీరు ఇప్పుడు రోజుకు అదనంగా 500 ఎంబి డేటా ప్రయోజనాన్ని పొందుతారు. వీడియో స్ట్రీమింగ్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ పనుల కోసం డేటాను ఎక్కువగా ఉపయోగించే వారికి ఈ మార్పు ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ప్లాన్‌లో ఏమేమి ఉన్నాయో తెలుసుకుందాం..

**బిఎస్ఎన్ ఎల్ రూ. 485 ప్లాన్‌లో**

ఈ ప్లాన్ ఎక్కువ డేటాను అందించడమే కాకుండా ఇతర ముఖ్యమైన ప్రయోజనాలను కూడా అందిస్తుంది. వినియోగదారులకు రోజుకు 2.5 జిబి హై-స్పీడ్ డేటా, అన్ని నెట్‌వర్క్‌లలో అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎల్ ఎంఎస్ సందేశాలు, మొత్తం 72 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. అయితే, ఈ డేటా బోనస్ ఆఫర్ మార్చి 31, 2026 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతుందని బిఎస్ఎన్ ఎల్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌లో స్పష్టం చేసింది. అంటే, ఈ అదనపు డేటాను సద్వినియోగం చేసుకోవడానికి వినియోగదారులకు పరిమిత సమయం మాత్రమే ఉంది. అందువల్ల, కొత్త రీఛార్జ్ చేసుకోవాలని ఆలోచిస్తున్న వారికి ఇది ఒక గొప్ప అవకాశం కావచ్చు.

## షేర్లు అమ్మేస్తున్న విదేశీ ఇన్వెస్టర్లు..

**భారతీయ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు నిరాకరణ**

**భారతీయ మార్కెట్ నుంచి రూ.50 వేల కోట్లకు పైగా ఉపసంహరణ..**

**మార్కెట్‌కు బూస్ట్‌గా స్వదేశీ ఇన్వెస్టర్లు..**

భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో 2026 మార్చి నెల ఒక అత్యంత గడ్డు కాలంగా మిగిలిపోయేలా కనిపిస్తోంది. గడిచిన వారం రోజులుగా దలాల్ స్ట్రీట్‌లో విదేశీ ఇన్వెస్టర్లు ప్రదర్శిస్తున్న అమ్మకాల జోరు చూస్తుంటే.. మార్కెట్ తీవ్రమైన ఒత్తిడిలో ఉన్నట్లు స్పష్టమవుతోంది. కేవలం ఒకే వారంలో సుమారు రూ. 35,475 కోట్ల విలువైన విదేశీ పెట్టుబడులు బయటకు వెళ్లిపోవడం అనేది ఒక సాధారణ విషయం కాదుప్రస్తుతం స్టాక్ మార్కెట్లను కుదిపేస్తున్న ప్రధాన అంశం పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ దేశాల ఆర్థిక ముఖచిత్రాన్ని మారుస్తున్నాయి. సాధారణంగా ఇలాంటి అనిశ్చితి నెలకున్నప్పుడు.. అంతర్జాతీయ ఇన్వెస్టర్లు రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడరు. వారు తమ పెట్టుబడులను భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచిఉపసంహరించుకుని, సురక్షితమైన ఆస్తులుగా భావించే బంగారం లేదా అమెరికా డాలర్ల వైపు మళ్లుతారు. దీనినే ఆర్థిక పరిభాషలో 'రిస్క్-ఆఫ్' విధానం అంటారు.

**ముడి చమురు సెగ...** భారతదేశం తన చమురు అవసరాలలో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. పశ్చిమాసియాలో దాడులు పెరగడం వల్ల చమురు సరఫరాకు ఆటంకం కలుగుతుందనే భయం మార్కెట్లో నెలకొంది. దీనివల్ల ముడి చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. చమురు ధరలు పెరిగితే ఆ ప్రభావం రవాణా రంగంపై పడి, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇది అంతిమంగా ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ద్రవ్యోల్బణం పెరిగితే.. రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉండదు.. ఇది కంపెనీల లాభాలపై దెబ్బకొడుతుంది. విదేశీ ఇన్వెస్టర్లు ఈ ముప్పును ముందే పసిగట్టి తమ వాటాలను విక్రయిస్తున్నారు.

విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లను తరచుగా 'హాట్ మనీ' అని పిలుస్తారు. ఎందుకంటే వీరు లాభాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడికి వెళ్తారు.. ముప్పు కనిపిస్తే అంతే వేగంగా బయటకు వచ్చేస్తారు. నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ( డేటాను పరిశీలిస్తే... ఈ వారం అమ్మకాల పరంపర షాక్‌కు గురిచేస్తోంది. సోమవారం అత్యధికంగా రూ. 10,827 కోట్ల ఉపసంహరణతో వారం ఘోరంగా ప్రారంభమైంది. మంగళవారం, బుధవారం వరుసగా రూ. 9,406 కోట్లు, రూ. 4,376 కోట్లు వెనక్కి వెళ్లాయి. శుక్రవారం ఒకరోజు విరామం (సెలవు) తర్వాత మళ్లీ రూ. 10,965 కోట్ల భారీ అమ్మకాలు జరిగాయి.ఇలా మొత్తం రూ.50 వేల కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయి.

మొత్తంగా ఈ మార్చి నెలలో ఇప్పటివరకు రూ. 88,180 కోట్లు బయటకు వెళ్లడం 2026లోనే అతిపెద్ద రికార్డు. ఇది మార్కెట్ సెంటిమెంట్ ఎంత బలహీనంగా ఉందో సూచిస్తోంది. విదేశీయులు ఇంత భారీగా అమ్ముతున్నా, భారత మార్కెట్ పూర్తిగా కుప్పకూలకపోవడానికి ప్రధాన కారణం దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు , రిటైల్ ఇన్వెస్టర్లు. మ్యూచువల్ ఫండ్స్ ద్వారా వస్తున్న సిప్ ( పెట్టుబడులు మార్కెట్‌కు ఒక రక్షణ కవచంలా నిలుస్తున్నాయి. విదేశీయులు అమ్ముతున్న షేర్లను దేశీయ సంస్థలు కొనుగోలు చేస్తూ మార్కెట్‌ను నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే.. విదేశీ అమ్మకాల ఒత్తిడి మరీ ఎక్కువగా ఉంటే, దేశీయ పెట్టుబడులు కూడా ఎంతవరకు నిలబడతాయనేది ప్రశ్నార్థకమే.

**ఇన్వెస్టర్లు ఏం చేయాలి..?** ప్రస్తుత పరిస్థితుల్లో మార్కెట్ నిపుణులు ఒకటే సూచిస్తున్నారు: 'కంగారు పడి నిర్ణయాలు తీసుకోవద్దు' అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలు కుదుటపడే వరకు మార్కెట్లలో ఇలాంటి ఒడిదుడుకులు సహజం. వాల్యుయేషన్ల పరంగా కొన్ని షేర్లు ఇప్పుడు ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తున్నప్పటికీ.. గ్లోబల్ పరిస్థితులు సానుకూలంగా మారే వరకు వేచి చూడటం ఉత్తమం. ముఖ్యంగా ముడి చమురు ధరలు, అమెరికా బాండ్ ఈల్డ్స్‌పై కన్నేసి ఉంచడం ద్వారా మార్కెట్ గమనాన్ని అంచనా వేయవచ్చు.

## ఎర్నెస్ట్ & యంగ్ కు 'ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డు



సాంకేతికత ఆధారిత ఆవిష్కరణల ద్వారా భారతదేశవు అంతర్-నగర లాజిస్టిక్స్ వ్యవస్థను మార్చడంలో వారి పాత్రను గుర్తించి, ఎర్నెస్ట్ ఢ యంగ్ సంస్థ పోర్టర్ సహ-వ్యవస్థాపకులైన ప్రణవ్ గోయల్ మరియు ఉత్తమ్ దిగ్గాలను స్టార్టప్ విభాగంలో 'ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ 2025' అవార్డు విజేతలుగా ప్రకటించింది. ఈ అవార్డును భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పీయూష్ గోయల్ అందజేశారు. 2014లో స్థాపించబడిన పోర్టర్, అనధికారిక, నగదు ఆధారిత లావాదేవీల నుండి ఒక వ్యవస్థీకృత, డిజిటల్‌గా నమోదు చేయబడిన వ్యవస్థకు మారడానికి వీలు కల్పించడం ద్వారా పట్టణ సరుకుల రవాణాను అధికారికం చేయడంలో సహాయపడింది. , ఈ సంస్థ 6 లక్షలకు పైగా డ్రైవర్-భాగస్వాముల నెట్‌వర్క్‌తో 41 నగరాల్లో దాదాపు 30 లక్షల మీవీజులకు మద్దతు ఇస్తూ, భారతదేశవ్యాప్తంగా చిన్న వ్యాపారాలకు నమ్మకమైన సరుకుల రవాణాను బలోపేతం చేస్తోంది.

## ది బ్రాండ్ అవతార్ ఉత్కంఠ ప్రదర్శన



రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఎక్స్‌వి - 15 ఇయర్స్ విత్ యు' కార్యక్రమపు తొలి అంకం కోసం హైదరాబాద్ నగరం ఉత్సాహభరితంగా మారింది. దశాబ్దన్నర కాలంగా సంగీత ప్రక్రియకు నిర్వచనం ఇస్తున్న తన సంగీత ప్రస్థానాన్ని పురస్కరించుకుని, అనిరుధ్ "హిట్‌ల రారాజు"గా తన బిరుదును మరోసారి నిరూపించుకునేలా ఒక అద్భుతమైన ప్రదర్శనను అందించారు. గతాన్ని గుర్తుచేసే 'వై దిస్ కొలవెరి డి' గీతం నుండి, స్టేడియంను దద్దరింపజేసే 'హుకుమ్', 'అరబిక్ కుతు', 'జలబులజంగు' వంటి పాటల బీట్స్ వరకు, ఆ రాత్రి మొదటి స్వరం నుండి చివరి స్వరం వరకు ప్రేక్షకులను కట్టిపడేస్తూ, ఒక ఉత్సాహభరితమైన వాతావరణాన్ని కొనసాగించింది. బ్రాండ్ అవతార్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ అయిన హేమచంద్రన్ మాట్లాడుతూ, "అనిరుధ్ రవిచందర్ యొక్క 15 సంవత్సరాల ప్రయాణం ఆధునిక భారతీయ సంగీత పరిణామానికి ఒక నిదర్శనం: ధైర్యమైన, సరిహద్దులను దాటిన మరియు తన అభిమానులతో గాఢంగా అనుబంధం ఉన్న ప్రయాణం అది. ఈ చారిత్రాత్మక పర్యటనను సాకారం చేయడం మరియు నగరంలో ఆయన మొట్టమొదటి కచేరీకి హైదరాబాద్‌ను వేదికగా ఎంచుకోవడం మాకు ఈ క్షణాన్ని మరింత అర్థవంతంగా చేసిందన్నారు.

## 2047 నాటికి సంపన్న దేశంగా భారత్

**అమెరికన్ మ్యాగజైన్ రిపోర్ట్**



భారతదేశ ఆర్థిక వృద్ధి గురించి కీలక నివేదిక విడుదలైంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యే (2047) నాటికి భారత్‌కు సంపన్న దేశంగా మారే సామర్థ్యం ఉందని అమెరికా మ్యాగజైన్ 'వాషింగ్టన్ ఎగ్జామినర్' తన నివేదికలో పేర్కొంది. ప్రపంచదేశాలు ఎదుగుతున్న ఆర్థిక శక్తిగా భారత్‌ను పరిగణిస్తున్నాయని వెల్లడించింది.

**వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక ప్రకారం**

గత రెండు దశాబ్దాలుగా భారత్ బలమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేసింది. 2003 నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ సగటు వార్షిక వృద్ధి రేటు 7శాతానికి పైగా ఉంది. రాబోయే 20 ఏళ్ల పాటు ఇదే జోరు కొనసాగితే దేశ తలసరి జీడీపీ 15,000 డాలర్లను దాటేస్తుంది. ఈ క్రమంలో భారత్ అధిక ఆదాయ స్థాయిని దాటేస్తుంది. ఇంతటి స్థాయిలో స్థిరమైన వృద్ధి సాధించడం వల్ల బ్రెజిల్, దక్షిణాఫ్రికా, తుర్కియే వంటి ఆర్థిక వ్యవస్థలను స్తంభింపజేసిన మధ్య ఆదాయ ట్రాప్‌ను (మిడిల్ ఇన్‌కమ్ ట్రాప్) భారత్ దాటేయగలదు.

**అవే భారత వృద్ధి అవకాశాలను పెంచుతున్నాయ్!**

జనాభా, పెరుగుతున్న సాంకేతికత, పాలసీలు వంటివి భారత వృద్ధి అవకాశాలకు మద్దతునిస్తున్నాయి. యువ జనాభా భారత్‌కు అతిపెద్ద బలం. అమెరికా, చైనాల కంటే భారత్‌లో ఎక్కువ యువత ఉంది. రాబోయే దశాబ్దాలలో పెద్ద సంఖ్యలో యువత శ్రామిక శక్తిలో ప్రవేశిస్తారు. ఇది ఉత్పాదకతను పెంచుతుంది. ఈ జనాభా ధోరణి బలమైన దేశీయ మార్కెట్‌కు మద్దతు ఇస్తుంది. వృద్ధి కోసం ఎగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఈ క్రమంలో దేశంలో రోడ్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, లాజిస్టిక్స్ కారిడార్ల వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెరుగుతున్నాయి. మరింత సమర్థవంతమైన రవాణా వ్యవస్థ సరఫరా గొలుసులను బలోపేతం చేస్తుంది. అంతేకాకుండా దేశీయ ఆర్థిక వ్యవస్థ విస్తరణకు మద్దతు ఇస్తుంది.

అలాగే సరఫరా గొలుసులలో జరిగిన ప్రపంచవ్యాప్త మార్పులు భారత్‌కు అనుకూలంగా పనిచేస్తున్నాయని 'వాషింగ్టన్ ఎగ్జామినర్' తన నివేదికలో పేర్కొంది. "వెస్ట్రన్ కంపెనీలు ముఖ్యంగా అమెరికాకు చెందినవి తమ కార్యకలాపాలను చైనా నుంచి భారత్‌కు తరలిస్తున్నాయి. యాపిల్ వంటి అగ్ర సంస్థలు భారత్‌లో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. దేశ వృద్ధి పయనంలో సాంకేతికత మరో కీలకమైన స్తంభం. దేశంలో డిజిటల్ మౌలిక సదుపాయాలు లక్షలాది మందిని ఆర్థిక వ్యవస్థలోకి తీసుకువచ్చాయి. ఈ డిజిటల్ విస్తరణ పన్ను రాబడులను పెంచడానికి సాయపడుతుంది. అలాగే చిన్న వ్యాపారులు నిధులను పొంది తమ కార్యకలాపాలను విస్తరించుకోవడానికి వీలు కల్పిస్తోంది." నివేదికలో స్పష్టం చేసింది.

స్టార్టప్ ఎకోసిస్టమ్, ఫైనాన్షియల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఈ-కామర్స్ వంటి రంగాలలో భారత్ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోందని 'వాషింగ్టన్ ఎగ్జామినర్' తన నివేదికలో వెల్లడించింది. ఈ పరిణామాలు భారత్ అధిక విలువ గల ఆర్థిక కార్యకలాపాల వైపునకు పయనించడానికి సహాయపడుతున్నాయని స్పష్టం చేసింది. అయితే ఇన్ని బలాలు ఉన్నప్పటికీ భారత్ ముంగిట కొన్ని సవాళ్లు మిగిలే ఉన్నాయని పేర్కొంది. అధికార యంత్రాంగంలోని అసమర్థతలు, అవినీతి, రాజకీయ విభజనలు వంటి సమస్యలు భారత్‌కు ఇబ్బందిగా మారాయని వెల్లడించింది. అయితే భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం దీర్ఘకాలిక వృద్ధికి మద్దతుగా పన్నుల విధానం, న్యాయ వ్యవస్థ, విద్య వంటి రంగాలలో క్రమంగా సంస్కరణలను ప్రారంభించిందని పేర్కొంది.

**వాషింగ్టన్ ఎగ్జామినర్ నివేదిక ప్రకారం**

నిరంతర పెట్టుబడులు, కార్మిక శక్తిని విస్తరించడం, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా దేశాలు అధిక ఆదాయ హోదాకు మారగలవని చారిత్రక ధోరణులు తెలియజేస్తున్నాయి. ఈ మూడు లక్షణాలు భారత్‌కు ఉన్నాయి. ప్రపంచ టెక్నాలజీ సంస్థలు, ప్రధాన ఆర్థిక సంస్థలు భారత వృద్ధి గాథకు ఎక్కువగా మద్దతు ఇస్తున్నాయి. గత రెండు దశాబ్దాలుగా భారత స్టాక్ మార్కెట్ బలమైన పనితీరు కనబరుస్తోంది. సగటున ఏడాదికి 15శాతం వార్షిక రాబడిని అందిస్తోంది. ఇది రాబోయే సంవత్సరాల్లో భారత్ ఒక ప్రధాన ఆర్థిక, రాజకీయ శక్తిగా ఆవిర్భవించగలదనే అంచనాలను మరింత బలపరుస్తోంది.




# పాలనలో.. రారాజు




■ ప్రధాని నరేంద్ర మోడీ సరికొత్త రికార్డు ■ విరామం లేకుండా 8,931 రోజుల పాటు పాలకుడిగా సత్తా ■ పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డు బద్దలు ■ వరుసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీ పక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత ■ దీర్ఘకాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర తొలి నేత కూడా మోడీయే ■ వికసిత భారత్ 2047" దిశగా మోడీ దార్శనిక నాయకత్వం ప్రశంసలు ■ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అభినందనలు

ఎన్యూఢిల్లీ : తన రాజకీయ జీవితంలో ప్రధాని మోదీ మరో అరుదైన మైలురాయిని చేరుకున్నారు. 8,931 రోజుల పాటు (గుజరాత్ సీఎం పదవీకాలం సహా) ఎలాంటి విరామం లేకుండా దేశంలో సుదీర్ఘకాలం ప్రభుత్వ అధిపతిగా పనిచేసిన వ్యక్తిగా నిలిచారు. ఇప్పటి వరకు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న ఈ రికార్డును మోదీ అధిగమించారు. చామ్లింగ్ సిక్కిం ప్రభుత్వ అధిపతి (ముఖ్యమంత్రి)గా 8,930 రోజులు పనిచేశారు. 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన మోదీ 2014లో ప్రధానమంత్రి అయ్యే వరకు ఆ పదవిలో ఉన్నారు. అప్పటినుంచి నేటి వరకు ప్రధానిగా కొనసాగుతున్నారు.
గుజరాత్‌కు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా మోదీ నిలిచారు. అంతే కాకుండా ముఖ్యమంత్రిగా ఎక్కువ అనుభవమున్న ప్రధాని కూడా ఆయనే. స్వాతంత్ర్యానంతరం జన్మించి, దీర్ఘకాలం ప్రధానిగా ఉన్న కాంగ్రెసేతర తొలి నేత కూడా మోదీయే. కేంద్రంలో రెండుసార్లు పూర్తి పదవీకాలాన్ని పూర్తిచేసుకొని, మూడోసారి అధికారం చేపట్టిన కాంగ్రెసేతర పార్టీ నేతగా రికార్డు నెలకొల్పారు. వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో తన పార్టీని మోదీ విజయపథంలో నడిపించారు. దీంతో మూడు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని సాధించిన నెహ్రూ రికార్డును సమం చేశారు. గతేడాది జులైలో మోదీ.. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రికార్డును అధిగమించి వరుసగా దేశంలో అత్యధిక కాలం పనిచేసిన రెండో ప్రధానిగా నిలిచారు. వరుసగా ఆరు ఎన్నికల్లో ఒక పార్టీ పక్ష నేతగా ఎన్నికైన ఏకైక నేత నరేంద్రమోదీ. 2002, 2007, 2012లలో గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి సీఎం అయ్యారు. 2014, 2019, 2024 సార్వత్రిక ఎన్నికల్లో నెగ్గి ప్రధాని అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. దేశానికి దీర్ఘకాలం సేవలందిస్తూ చారిత్రక రికార్డు నెలకొల్పడం విశేషమని ఆయన పేర్కొన్నారు. "దేశానికి 8,931 రోజుల పాటు సేవ చేయడం ఒక అద్భుతమైన ఘనత. ఇది దేశ ప్రగతి, శ్రేయస్సు పట్ల మీకున్న అంకితభావానికి నిదర్శనం. 2047 నాటికి 'వికసిత భారత్' సాధనకు మీరు చూపుతున్న దిశ, దార్శనిక నాయకత్వం దేశానికి స్ఫూర్తిదాయకం" అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు. అలాగే ఆయనకు మంచి ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు.
ఇదే సందర్భంలో ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ప్రధాని మోదీకి అభినందనలు తెలిపారు. భారత చరిత్రలో సుదీర్ఘకాలం ప్రభుత్వాధినేతగా కొనసాగిన వ్యక్తిగా కొత్త జాతీయ రికార్డు సృష్టించడం గర్వకారణమని అన్నారు. "ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ పట్ల మీకున్న నిబద్ధత, దార్శనిక నాయకత్వం దేశవ్యాప్తంగా కోట్ల మందికి స్ఫూర్తినిస్తోంది" అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం మోదీ సుదీర్ఘ పాలన దేశ రాజకీయాల్లో ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తూ, భారత అభివృద్ధి ప్రయాణానికి కొత్త దిశను నిర్దేశిస్తున్నదని విశ్లేషకులు భావిస్తున్నారు

# 'ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించండి

■ - అసెంబ్లీ ఎన్నికల వేళ అధికారులకు ఈసీ ఆదేశాలు




న్యూఢిల్లీ : అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, బంగాల్ శాసనసభ ఎన్నికలతో పాటు మరో ఆరు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ రోజున మొత్తం 2,18,807 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయా రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల కమిషనర్లకు (సీఈఓలకు) సూచించింది. ఈ మేరకు పత్రికా ప్రకటన రిలీజ్ చేసింది.
**సీఈసీ ప్రకటనలో ఏముందంటే?**
పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, ఓటర్లు వేచి ఉండేందుకు ప్రదేశం, మరుగుదొడ్డి, తగినంత లైటింగ్, దివ్యాంగుల కోసం సరైన వాలుతో కూడిన ర్యాంప్, స్టాండర్ట్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్, సరైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సీఈసీ ఎన్నికలు జరగబోయే రాష్ట్రాల, యూటీల ఎన్నికల కమిషనర్లను ఆదేశించింది. అలాగే పోలింగ్ కేంద్రంలో వేచి ఉండేవారు కూర్చొనేందుకు బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించింది. ఓటర్లు గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు, అలాగే వారి అవగాహన కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఒకే రకమైన నాలుగు ఓటరు సౌకర్యాల పోస్టర్లను ప్రదర్శించాలని కోరింది. ఈ పోస్టర్‌ల్లో పోలింగ్ కేంద్రం వివరాలు, అభ్యర్థుల జాబితా, అనుమతించే ఐడెంటిటీ ప్రూఫ్స్ జాబితా, ఓటింగ్ ప్రక్రియ వివరాలు ఉండాలని చెప్పింది. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు తమ పోలింగ్ బూత్ నంబరును, ఓటరు జాబితాలోని క్రమ సంఖ్యను కనుగొనడంలో సహాయపడటానికి బూత్ స్థాయి అధికారులను (బీఎల్ఓ)/వీఏబీ) అందుబాటులో ఉంటాలని సీఈఓ పేర్కొంది. ఓటర్లు పోలింగ్ ప్రాంగణానికి సమీపిస్తున్నప్పుడు వీఏబీలు ఓటర్లకు అవసరమైన సూచనలు, సహాయం చేయాలని సూచించింది. అలాగే పోలింగ్ స్టేషన్ ప్రవేశ ద్వారం వెలుపల ఓటర్ల కోసం మొబైల్ ఫోన్ డిపాజిట్ సౌకర్యం కల్పించాలని స్పష్టం చేసింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించే ముందు తమ ఫోన్‌ను (స్విచ్ఛాఫ్ చేసి) అక్కడి వాలంటీర్‌కు ఇచ్చి, ఓటేసిన తర్వాత మళ్లీ ఫోన్‌ను తీసుకోవచ్చని వెల్లడించింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించింది. ఓటర్లకు ఎలాంటి ఆటంకాలు లేని, ఆహ్లాదకరమైన ఓటింగ్ అనుభవాన్ని అందించేందుకు, పోలింగ్ తేదీలకు చాలా ముందుగానే అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించింది.
**ఈవీఎంల మొదట దశ ర్యాండమైజేషన్ పూర్తి :** అసోం, కేరళ, పుదుచ్చేరిలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంలు, వీవీప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని భారత ఎన్నికల సంఘం శనివారం ప్రకటించింది. జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారని పేర్కొంది. ఈవీఎంలను వాటి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను రెండు దశల ర్యాండమైజేషన్ పద్ధతి ద్వారా నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. కాగా, ఈవీఎం రాండమైజేషన్ అనేది ఈవీఎంలను ఏ నియోజకవర్గానికి, ఏ పోలింగ్ కేంద్రానికి కేటాయించాలో నిర్ణయించే ప్రక్రియ. ఇది రెండు దశల్లో జరుగుతుంది. మొదటి దశలో నియోజకవర్గాల వారీగా, రెండో దశలో పోలింగ్ కేంద్రాల వారీగా యంత్రాలను కేటాయిస్తారు. ఇది ఎన్నికల్లో పారదర్శకతను పెంచుతుంది. అందుకే సీఈసీ ఈవీలంల ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపడుతోంది.

**త్వరలో అసెంబ్లీ ఎన్నికలు**
కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవలే కేరళ, తమిళనాడు, బంగాల్, అసోం, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ చేసింది. కేరళ, పుదుచ్చేరి, అసోంలో ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగనుంది. బంగాల్‌లో ఏప్రిల్ 23, 29న రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. అలాగే తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఈ నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం, మరో ఆరు రాష్ట్రాల్లో జరిగే ఉపఎన్నికల ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.
కాగా, కేరళలో ప్రస్తుతం ఎల్డీఎఫ్ అధికారంలో ఉండగా, ఈ సారి అక్కడ లెఫ్ట్ కూటమి, యూడీఎఫ్, బీజేపీ మధ్య త్రిముఖ పోరు ఏర్పడింది. బంగాల్‌లో టీఎంసీ పాలన కొనసాగుతుండగా, ఆ పార్టీకి ఈ సారి బీజేపీ గట్టి పోటీ ఇవ్వనుంది. అసోంలో బీజేపీ హ్యాట్రిక్ సాధించాలని సిద్ధమవుతుండగా, కమళదళాన్ని దెబ్బకొట్టాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. తమిళనాడులో డీఎంకే, అన్నాడీఎంకే, టీవీకే పార్టీల మధ్య త్రిముఖ పోరు నెలకొంది.

# లిటిల్ ఇండియాపై ఇరాన్ దాడి


■ యుద్ధంలో 7,500 భారత సంతతి ప్రజలు



న్యూఢిల్లీ: ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పోరు తీవ్రత పెరుగుతూనే ఉంది. ఇజ్రాయెల్ అణు నగరంగా పిలవబడే 'డిమోనా'పై ఇరాన్ శనివారం క్షిపణుల వర్షం కురిపించింది. ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రంపై జరిగిన దాడికి ప్రతీకారంగానే, తాము డిమోనాను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ ప్రకటించింది. పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు ఏమాత్రం చల్లారడం లేదు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పోరు మూడు వారాలు గడిచినా, దాడుల తీవ్రత పెరుగుతూనే ఉంది. తాజాగా ఇజ్రాయెల్ అణు నగరంగా పిలవబడే 'డిమోనా'పై ఇరాన్ శనివారం క్షిపణుల వర్షం కురిపించింది. ఇరాన్‌లోని నతాంజ్ అణు కేంద్రంపై జరిగిన దాడికి ప్రతీకారంగానే, తాము డిమోనాను లక్ష్యంగా చేసుకున్నట్లు ఇరాన్ ప్రకటించింది. ఈ దాడుల్లో సుమారు 33 మంది గాయపడినట్లు సమాచారం.
**ఇజ్రాయెల్‌లోని భారతీయ హృదయం :** నెగెవ్ ఎడారిలో ఉన్న డిమోనా నగరం కేవలం అణు పరిశోధనా కేంద్రానికే కాదు, భారతీయులతో ఉన్న విడదీయలేని బంధానికి కూడా ప్రసిద్ధి. అందుకే దీనిని 'లిటిల్ ఇండియా' అని పిలుస్తారు. ఇక్కడి మొత్తం జనాభాలో సుమారు 30 శాతం మంది భారతీయ సంతతికి చెందిన యూదులే ఉండటం విశేషం. ఈ నగర వీధుల్లో నడుస్తుంటే జిలేబీలు, సోన్ పాప్డి, గులాబ్ జామున్, భేల్‌పురి వంటి భారతీయ వంటకాల సువాసనలు గుబాళిస్తుంటాయి. ఇక్కడ మరాఠీ, హిందీ భాషలు వినిపిస్తుంటాయి. భారత్ లాగే రంగురంగుల వస్త్రధారణ, క్రికెట్ పట్ల అమితమైన ఆసక్తి ఇక్కడ కనిపిస్తుంది. దీపావళి, ఓనం వంటి పండుగలను ఇక్కడ అత్యంత వైభవంగా జరుపుకుంటారు. 2025 నవంబర్‌లో జరిగిన ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్, ఇటీవల జరిగిన మ్యూజిక్ ఫెస్టివల్‌కు ఇక్కడి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.
**వలసల చరిత్ర :** 1950, 1960వ దశకాల్లో భారత్ నుంచి పెద్ద ఎత్తున యూదులు ఇజ్రాయెల్‌కు వలస వెళ్లారు. మహారాష్ట్రకు చెందిన బెనే ఇజ్రాయిలీలు, కేరళకు చెందిన కొచిన్ యూదులు, కోల్‌కతాకు చెందిన బాగ్దాదీ యూదులు, అలాగే ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్ నుంచి బెనై మెనాషే కమ్యూనిటీ వారు ఇక్కడ స్థిరపడ్డారు. వీరిలో ఎక్కువ మంది ప్రస్తుతం వజ్రాల వ్యాపారులుగా, ఐటీ నిపుణులుగా రాణిస్తున్నారు. డిమోనాలో ఉన్న 'షిమోన్ పెరెస్ నెగెవ్ అణు కేంద్రం' ఇజ్రాయెల్‌కు అత్యంత కీలకం. 1958లో నిర్మాణం ప్రారంభమైన ఈ కేంద్రం, 1964 నుంచి ఆపరేషన్ స్థితిలో ఉంది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థలు పూర్తిగా అడ్డుకోలేకపోవడంతో, అణు కేంద్రం సమీప ప్రాంతాల్లో నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతిగా ఇరాన్ గల్ఫ్ దేశాలతో పాటు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటోంది. ఈ పరిణామాలు ప్రపంచ దేశాలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# ట్రంప్ నుంచి గ్రీన్‌లాండ్‌ను కాపాడుతాం

■ ఈయూ పిలవగానే వెళ్లడానికి మేం రెడీ ■ డియాగో గార్షియాపై మిస్సైల్ ఎటాక్‌తో మాకు సంబంధం లేదు ■ ఇరాన్ సైన్యం కీలక ప్రకటన




న్యూఢిల్లీ : అమెరికాతో యుద్ధం వేళ డెన్మార్క్‌లోని గ్రీన్‌లాండ్ ద్వీపంపై ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ నుంచి గ్రీన్‌లాండ్‌ను రక్షించేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఒకవేళ యూరోపియన్ యూనియన్ (ఈయూ) పిలిస్తే, వెంటనే గ్రీన్‌లాండ్‌ను రక్షించడానికి వెళ్తామని తెలిపింది. తాజాగా ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధి ఈ వ్యాఖ్యలు చేశారు.
**గ్రీన్‌లాండ్‌ను కాపాడేందుకు మేం వస్తాం : ఇరాన్**
"గ్రీన్‌లాండ్ ద్వీపాన్ని అమెరికాకు ఇచ్చేయాలని తొలుత ఈయూను ట్రంప్ బెదిరించారు. అనంతరం అదే ఈయూతో ట్రంప్ ప్రాధేయపడ్డారు. ఇరాన్‌పై యుద్ధంలో అమెరికాకు ఈయూ సైనిక సాయం చేయకుంటే, గ్రీన్‌లాండ్‌ను లాక్కుంటామని ఇప్పుడు మళ్లీ ట్రంప్ బెదిరిస్తున్నారు. ఒకవేళ గ్రీన్‌లాండ్‌ను కాపాడుకోలేని పరిస్థితిలో ఈయూ ఉంటే, ఇరాన్‌ను పిలవండి. గ్రీన్‌లాండ్‌ను కాపాడేందుకు మాదేశం వస్తుంది" అని ఇరాన్ సైన్యం అధికార ప్రతినిధి వెల్లడించారు.
డియాగో గార్షియాపై మిస్సైల్ ఎటాక్ : తమకు సంబంధం లేదన్న ఇరాన్
హిందూ మహాసముద్రంలోని డియాగో గార్షియా ద్వీపంలో ఉన్న బ్రిటన్ సైనిక స్థావరంపై జరిగిన మిస్సైల్ దాడిలో తమ పాత్ర లేదని ఇరాన్ స్పష్టం చేసింది. ఇరాన్‌కు చెందిన ఓ సీనియర్ అధికారి ఈ విషయాన్ని చెప్పారంటూ అల్ జజీరా ఆదివారం రోజు ఒక కథనాన్ని ప్రసారం చేసింది.
**రెండు ఐసీబీఎం మిస్సైళ్లతో దాడి : వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం**
వ్యూహాత్మకమైన డియాగో గార్షియా ద్వీపంలో ఉన్న సైనిక స్థావరాన్ని అమెరికా, యూకే సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అమెరికా సైనిక ఆపరేషన్లకు ఇది కీలకమైంది. ఈ ద్వీపంలోని చాగోస్ ఆర్కిపెలాగో అనే పగడపు దిబ్బలో ఉన్న సైనిక స్థావరంపై రెండు ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ మిస్సైళ్ల(ఐసీబీఎం)తో ఇరాన్ దాడి చేసిందంటూ అమెరికా మీడియా సంస్థ వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. వీటిలో ఒక మిస్సైల్ గాల్లోనే ఫెయిల్ కాగా, మరొకదాన్ని గగనతల రక్షణ వ్యవస్థ కూల్చేసిందని పేర్కొంది. అయితే ఏ తేదీన ఈ దాడి జరిగిందనే సమాచారాన్ని ఈ కథనంలో ప్రస్తావించలేదు.
**ఇరాన్ మిస్సైళ్ల రేంజ్ 2వేల కిలోమీటర్లే :** ఇరాన్‌కు దాదాపు 4వేల కిలోమీటర్ల దూరంలో డియాగో గార్షియా ద్వీపం ఉంది. అంత దూరంలోని లక్ష్యాలను ఛేదించగలిగే మిస్సైళ్లు తమ దగ్గర లేవని ఇరాన్ మొదటినుంచీ చెబుతోంది. 2వేల కిలోమీటర్లకు మించిన రేంజ్ కలిగిన క్షిపణులు తమ దగ్గర లేవని గత నెలలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి తెలిపారు.
**ఇరాన్ ఈ ప్రపంచానికే పెనుముప్పు : ఇజ్రాయెల్**
డియాగో గార్షియాపై వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని హైలైట్ చేస్తూ ఇజ్రాయెల్ ఆర్మీ (ఐడీఎఫ్) ఒక ట్వీట్ చేసింది. ఇరాన్ దగ్గర 4వేల కిలోమీటర్ల రేంజ్ కలిగిన మిస్సైళ్లు ఉండటం అనేది ఐరోపా, ఆసియా, ఆఫ్రికాలోని డజన్ల కొద్దీ దేశాలకు పెనుముప్పు అని ఐడీఎఫ్ తెలిపింది. లాంగ్ రేంజ్ మిస్సైళ్లను తయారుచేయడంపై ఇరాన్‌కు ఆసక్తి ఉందనేది దీనితో తేటతెల్లం అవుతోందని ఆరోపించింది. యావత్ ప్రపంచానికే ముప్పులా ఇరాన్ తయారైందని ఐడీఎఫ్ మండిపడింది. ఇప్పుడు ఇరాన్ మిస్సైళ్లు లండన్, ప్యారిస్, బెర్లిన్ వంటి నగరాలకు చేరుకోగలవని పేర్కొంది.
**వరుసగా నాలుగోవారం ఇరాన్‌లో ఇంటర్నెట్ బ్లాకౌట్**
ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవల నిలిపివేత వరుసగా నాలుగోవారం కూడా కొనసాగుతోంది. దాదాపు గత 500 గంటలుగా ఆ దేశంలోని ప్రజలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ లేదు. అమెరికా- ఇజ్రాయెల్‌తో యుద్ధం నేపథ్యంలో ఇంటర్నెట్ సేవలను ఇరాన్ ప్రభుత్వం నిలిపివేసింది. దీనివల్ల ఇరాన్ ప్రజలు కనీసం పరస్పర కమ్యూనికేషన్ చేసుకోలేకపోతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ అంశం అక్కడి జన జీవితాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని పరిశీలకులు అంటున్నారు. దేశ ప్రజలు ఇంటర్నెట్‌ను పొందే ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ఇరాన్ నిలిపివేసిందని సైబర్ మానిటరింగ్ సంస్థ నెట్‌బ్లాక్స్ తెలిపింది. శాటిలైట్ కనెక్షన్లు, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌ల(వీపీఎన్)తోనూ ఇరానీయులు ఇంటర్నెట్‌ను పొందలేకపోతున్నారని పేర్కొంది. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ఇరానీయులు కుటుంబీకులు, బంధువుల యోగక్షేమాలను తెలుసుకునే ఏకైక మార్గం కూడా మూసుకుపోయిందని నెట్‌బ్లాక్స్ వెల్లడించింది. ప్రజా భద్రత, సమన్వయం, భావోద్వేగ మద్దతుకు ఇంటర్నెట్ కమ్యూనికేషన్ అనేది కీలకమని తెలిపింది. ఇంటర్నెట్ సర్వీసులు లేక ఇక్కట్లు పడుతున్నామని ఇరానీయులు చెప్పారంటూ అల్ జజీరాలో కథనాలు ప్రసారమయ్యాయి. పశ్చిమాసియా యుద్ధం తీవ్రరూపు దాలుస్తున్న ప్రస్తుత తరుణంలో, ఇంటర్నెట్ సేవల పునరుద్ధరణపై ఇరాన్ ఇప్పటిదాకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు.

## కెన్యా తీరంలో చిక్కుకుపోయిన వేలాది లగ్జరీ కార్లు



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గల్ఫ్ దేశాలపై దాడులు చేస్తున్న ఇరాన్.. హర్మూజ్ జలసంధిలో నౌకల రాకపోకలపైనా ఆంక్షలు కొనసాగిస్తోంది. దీంతో.. అనేక ఇంధన, సరకు రవాణా నౌకలు నిలిచిపోతున్నాయి. ఈ క్రమంలోనే జపాన్ నుంచి దుబాయ్‌కు చేరాల్సిన వేలాది లగ్జరీ కార్లు కెన్యా తీరంలో చిక్కుకుపోయాయి. ఇప్పటికే దాదాపు నాలుగు వేల కార్లు ఇక్కడ చిక్కుకుపోగా.. వచ్చే వారం మరో ఐదు వేల వాహనాలు రానున్నాయి. పోర్షే సహా ఆయా కంపెనీల లగ్జరీ కార్ల లోడ్‌తో జపాన్‌లోని యోకోహామా నుంచి గత నెలలో నౌకలు బయల్దేరాయి. దుబాయ్‌లోని జాబెల్ అలీ పోర్ట్‌లో వాటిని డెలివరీ చేయాల్సి ఉంది. అయితే, అంతలోనే యుద్ధం మొదలైంది. మార్చి 1న జాబెల్ అలీ పోర్ట్‌పైనా దాడులు జరిగాయి. దీంతో 4,000 కార్లతో అక్కడికి వెళ్లాల్సిన ఓ నౌకను కెన్యాలోని లాము పోర్ట్‌కు మళ్లించారు. ఇక్కడి గిడ్డంగుల్లో ఆ కార్లను పార్క్ చేశారు. వచ్చే వారం మరో 5,000 వాహనాలతో కూడిన నౌక రానున్నట్లు నౌకాశ్రయ అధికారులు తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకునేవరకు కార్లను ఇక్కడే ఉంచనున్నట్లు చెప్పారు.

## భారత్ చేరిన అమెరికా ఎల్‌పీజీ నౌక



న్యూఢిల్లీ : పశ్చిమాసియా సంక్షోభం కారణంగా చమురు, ఎల్‌పీజీ సరఫరా గొలుసుకు అంతరాయం ఏర్పడింది. దీంతో దేశంలో ముఖ్యంగా ఎల్‌పీజీకి కొరత ఏర్పడింది. ఈ పరిస్థితుల్లో భారత్‌కు ఊరటనిచ్చేలా అమెరికాకు చెందిన ఎల్‌పీజీ నౌక భారత్‌కు చేరింది. అమెరికాలోని టెక్సాస్ నుంచి బయల్దేరిన పయనీర్ నౌక ఎల్‌పీజీ లోడ్‌తో కర్ణాటకలోని మంగళూరు పోర్టుకు ఆదివారం చేరుకుంది. దీంతోపాటు రష్యాకు చెందిన చమురు నౌక కూడా దేశ సముద్రజలాల్లోకి ప్రవేశించింది. అక్వాటైటాన్ పేరుతో రష్యా నుంచి వచ్చిన ఈ నౌక శనివారమే మంగళూరు పోర్టును చేరినట్లు పలు ఆంగ్ల మీడియా సంస్థలు పేర్కొన్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చమురు సంక్షోభాన్ని తగ్గించడమే లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మార్చి 12 నాటికి రష్యా నౌకల్లో లోడ్ చేసిన చమురును కొనుగోలు చేయొచ్చని అనుమతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో రష్యా నౌక భారత్‌కు చేరుకోవడం గమనార్హం.

## హర్మూజ్‌కు యుకె అణు జలాంతర్గామి!



న్యూఢిల్లీ : హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్‌ను కట్టడి చేసేందుకు ఇతర దేశాలు కలిసి రావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బ్రిటన్‌కు చెందిన అణు జలాంతర్గామి 'హెచ్ఎంఎస్ అన్సన్' హర్మూజ్ జలసంధి వద్దకు చేరుకున్నట్లు సమాచారం. దీనిని ఉత్తర అరేబియన్ సముద్రంలో మోహరించినట్లు బ్రిటిష్ మీడియా పేర్కొంది. ఇందులో తోమహాక్ క్షిపణులు, భారీ టోర్పడోలు, శక్తిమంతమైన ఆయుధ సంపత్తి ఉన్నట్లు తెలిపింది. పశ్చిమాసియాలో ఘర్షణలు మరింత తీవ్రరూపం దాలిస్తే.. ఇరాన్‌పై బ్రిటన్ దళాలు దాడులు చేయవచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి.
**ఖతార్‌లో కూలిపోయిన హెలికాప్టర్ :** ఖతార్‌కు చెందిన ఓ హెలికాప్టర్ ప్రమాదానికి గురై పర్షియన్ గల్ఫ్‌లో కూలిపోయింది. ఘటనలో అందులో ప్రయాణిస్తున్న ఆరుగురు మృతి చెందారు. మరో వ్యక్తి గల్లంతు కాగా.. అతడి ఆచూకీ కోసం సహాయక దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. సాంకేతిక లోపంతో హెలికాప్టర్ కూలినట్లు ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అయితే, చనిపోయిన వారి వివరాలను మాత్రం వెల్లడించలేదు.

## ఇరాన్ వార్.. గాల్లోకి 50 లక్షల టన్నుల కర్బన ఉద్గారాలు



న్యూఢిల్లీ : అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తో పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. డ్రోన్లు, క్షిపణులు, బాంబు దాడులతో భారీగా కర్బన ఉద్గారాలు వెలువడుతు న్నాయి. యుద్ధం మొదలైన 14 రోజుల్లోనే 50 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ వెలువడినట్లు 'క్లైమేట్ అండ్ కమ్యూనిటీ ఇన్‌స్టిట్యూట్' వెల్లడించింది. భవనాల ధ్వంసంతో 24 లక్షల టన్నులు, రిఫైనరీలు, గ్యాస్ ప్లాంట్లపై దాడులతో 18 లక్షల టన్నుల ఉద్గారాలు వెలువడినట్లు తెలిపింది. ఈ ఉద్గారాలతో పర్యావరణానికి 1.3 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ 14 రోజుల్లో విడుదలైన విష వాయువులు ఓ దీవి ఏడాది పొడవునా విడుదల చేసే కాలుష్య ఉద్గారాల కంటే ఎక్కువని పరిశోధకులు పేర్కొన్నారు. 11 లక్షల కార్లను ఏడాది పాటు రోడ్లపై నడిపితే వచ్చే కాలుష్యం ఈ యుద్ధం వల్ల వచ్చిందన్నారు. దీనివల్ల యుద్ధం కొనసాగుతున్న ప్రాంతాల్లో యాసిడ్ (ఆమ్ల) వర్షాలు కురిసే అవకాశం కూడా ఉందన్నారు. ఈ గణాంకాలు కేవలం 14 రోజులవేనని.. ముందు రోజుల్లో యుద్ధం తీవ్రమైతే కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. హర్మూజ్‌లోని చమురు ట్యాంకర్‌లపై దాడుల వల్ల సముద్ర జలాలు కూడా విషపూరితమవుతాయని..దాని వల్ల జలచరాలు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోతాయన్నారు.

# ఇంధన కొరతపై ప్రధాని సమీక్ష

**పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ మంత్రులతో ప్రధాని కీలక భేటీ**

**పశ్చిమాసియా యుద్ధ నేపథ్యంలో - నిరంతరంగా ఇంధన సరఫరా చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలక నిర్ధేశాలు**



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో పెట్రోలియం, విద్యుత్, ఎరువుల రంగాల స్థితిగతులను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కీలక సమావేశం నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సీనియర్ మంత్రులతో సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా నిరంతర సరఫరా, సమర్థ పంపిణీపై ప్రధాని మోదీ చర్చించారు. వినియోగదారులు, పరిశ్రమల ప్రయోజనాలను కాపాడటానికి కేంద్రం అంతర్జాతీయ పరిణామాలను నిరంతరం పరిశీలిస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ తన ఆధీనంలో ఉంచుకుంది. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇరాన్ చాలా తక్కువ నౌకలను మాత్రమే దీని గుండా అనుమతిస్తోంది. ఈ దిగ్బంధం వల్ల భారత్ సహా అనేక దేశాలకు ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఇప్పటికే సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో ఫోన్ ద్వారా చర్చలు జరిపారు. గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు మరోవైపు గ్యాస్ పంపిణీని క్రమబద్ధీకరించడానికి, సరఫరా ఒత్తిళ్లను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా సిటీ గ్యాస్ ప్రాజెక్టుల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశిస్తూనే, కీలక రంగాలకు వాణిజ్య ఎల్‌పిజి కేటాయింపులను పెంచింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరాను పెంచేందుకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ దరఖాస్తులను 10 రోజులలోపు పరిష్కరించాలని పెట్రోలియం, పేలుడు పదార్థాల భద్రతా సంస్థ (రాజుూ) ఆదేశించింది. ఎల్పీజీపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని, పీఎన్‌జీకి మారాలని పట్టణ, నగరాల్లోని వాణిజ్య ఎల్పీజీ వినియోగదారులకు సూచించింది. గృహ ఎల్పీజీ సరఫరా స్థిరంగా ఉందని, పంపిణీ కేంద్రాల వద్ద ఎక్కడా సరఫరా నిలిచిపోలేదని, పేర్కొంది. భయాందోళనలతో చేసే బుకింగ్‌లు కూడా తగ్గుముఖం పట్టాయని పేర్కొంది.

## డీఎంకేకు షాక్.. కూటమి నుంచి వైదొలిగిన తమిళగ వాళ్వూరియా కట్చి



చెన్నై: డీఎంకేకు ఆ పార్టీ భాగస్వామ్య పక్షమైన తమిళగ వాళ్వూరియా కట్చి షాక్ ఇచ్చింది. డీఎంకే సారథ్యంలోని అధికార సెక్యులర్ అలయెన్స్ నుంచి వైదొలగుతు న్నట్టు ఆ పార్టీ అధ్యక్షుడు టి.వేలుమురగన్ ఆదివారంనాడు తెలిపారు. కడలూరు జిల్లా పన్రుటి నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యేగా వేలుమరుగన్ ఉన్నారు. డీఎంకే పెద్దన్న వైఖరిపై వేలుమురుగన్ అంసతృప్తి వ్యక్తం చేశారు. తమ పార్టీని నిర్ల్యం చేస్తోందని మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల షేరింగ్‌పై చర్చల్లో ఒక సీటు కేటాయిస్తామని డీఎంకే చెప్పింది. సామాజిక న్యాయంతో సప ఇతర పార్టీలు ఎలాంటి డిమాండ్లు చేయనప్పుడు మీరెందుకు చేస్తున్నారని మమ్మల్ని అడిగింది. కనీసం కొన్ని డిమాండ్లనయినా అంగీకరించాలని పదేపదే ప్రభుత్వాన్ని అడిగాను. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది' అని వేలుమురుగన్ తెలిపారు.

# అకాల వర్షాలకు అన్నదాతల ఆశలు నేలమట్టం!

● రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి భారీ దెబ్బ ● వేల ఎకరాల్లో పంటల నాశనం, రైతుల్లో ఆవేదన
● రూ.63 కోట్లకుపైగా నష్టం అంచనా వేసిన ప్రభుత్వం ● అరటి, మామిడి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం
● తక్షణ పరిహారం కోసం రైతుల ఎదురు చూపులు



అర్. శ్రీనివాస నాయక్, ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : కాలం కాని కాలంలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానలు తెలుగు రాష్ట్రాల వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేశాయి. నెలల తరబడి కష్టపడి పండించిన పంటలు ఒక్కసారిగా నేలమట్టం కావడంతో రైతన్నల కళ్లలో కన్నీళ్లు మిగిలాయి. అప్పులు చేసి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే దశలో నాశనం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయి. దీంతో వరి, మొక్కజొన్న, మినుము, పత్తి, మిర్చి వంటి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కోత దశలో ఉన్న పంటలు నేలకొరిగిపోగా, కళ్లాల్లో ఆరబెట్టిన పంటలు వర్షానికి తడిసి పాడయ్యాయి. పంట నష్టం తీవ్ర స్థాయికి చేరింది. అధికారుల ప్రాథమిక అంచనాల ప్రకారం 4,840 హెక్టార్లలో మొక్కజొన్న, 1,534 హెక్టార్లలో వరి, 310 హెక్టార్లలో మినుము పంటలు నష్టపోయాయి. ఉద్యాన పంటలు 1,300 హెక్టార్లకు పైగా దెబ్బతిన్నాయి. మొత్తం పంట నష్టం విలువ రూ.63 కోట్లకు పైగా ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కృష్ణా, నెల్లూరు, తిరుపతి, శ్రీ సత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నష్టం తీవ్రంగా నమోదైంది. ముఖ్యంగా తిరుపతి జిల్లా ఓబులవారిపల్లి మండలంలో సుమారు 700 ఎకరాల్లో అరటి తోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. 500 మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. అనంతపురం, కడప జిల్లాల్లో కూడా అరటి, మామిడి తోటలు నేలకొరిగాయి. మామిడి పంటపై భారీ ప్రభావం పడింది. పూత దశలో ఉన్న మామిడి పిందెలు నేలరాలడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిమ్మ, ఆరెంజ్, కూరగాయల పంటలు కూడా గాలివానకు దెబ్బతిన్నాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టం అయింది. మైలవరం, నందిగామ, పెనుగంచిప్రోలు మండలాల్లో ఎకరాలకు 40-50 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారు. లంక భూముల్లో ఆరబెట్టిన మిర్చి, పసుపు పంటలు వర్షానికి తడిసి నాశనం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో వరి, పత్తి, మిర్చి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. రాపూరు, ఉదయగిరి మండలాల్లో వడగండ్ల వానతో కోత దశలో ఉన్న పంటలు నేలపాలయ్యాయి. రైతులు ఎకరాకు 35 వేల వరకు పెట్టుబడి పెట్టి చివరికి నష్టాల్లో మిగిలిపోయారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎకరాకు లక్షన్నర నుంచి రెండున్నర లక్షల వరకు పెట్టుబడి పెట్టిన పంట కళ్ల ముందే తడిసి పాడవడంతో రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు తోడు గాలివానలు బలంగా వీచడంతో అరటి, బొప్పాయి, మునగ తోటలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల చెట్లు విరిగి పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. రైతులు చేసిన శ్రమ అంతా వర్షార్పణమైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఎకరాకు లక్షల రూపాయలు అప్పులు తీసుకుని సాగు చేశాం. పంట చేతికి వచ్చే సమయానికి వర్షం పడడంతో అంతా నష్టమైంది. ప్రభుత్వం ఆదుకోవాలి" అని రైతులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు. పంట నష్టం పూర్తి స్థాయిలో అంచనా వేసి తక్షణ పరిహారం అందించాలని కోరుతున్నారు. 33 శాతం నష్టం వచ్చినప్పుడే పరిహారం ఇస్తామని అధికారులు చెబుతుండటంపై కూడా అసంతృప్తి వ్యక్తమవుతోంది. కోనసీమ ప్రాంతంలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. అయినవిల్లి, మామిడికుదురు, అమలాపురం పరిసరాల్లో భారీ వర్షం కురిసింది. ఉత్తరాంధ్రలోని విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాలలో వానల హోరు కొనసాగుతోంది. ప్రకాశం జిల్లా మార్కాపురంలో కూడా అకాల వర్షం కురిసింది. దీంతో జనజీవనం కొంత స్తంభించిపోయింది. పశ్చిమ బంగాళాఖాతం సమీప ఉత్తరాంధ్ర ప్రాంతంలో సముద్ర మట్టానికి సుమారు 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం వెల్లడించింది. మరో రెండు రోజులు ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలు ఉన్నట్లు ఏపీ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అంచనా వేసింది. ఆదివారం రోజున కూడా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. రైతులు తమ పంటలు తడవకుండా చూసుకోవాలని అధికారులు సూచించారు. వర్షాలు కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడొద్దని తెలిపారు. ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బయట ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులు అలర్ట్ గా ఉండాలన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అకాల వర్షాలతో మిర్చి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కళ్ళాల్లో ఆరబెట్టిన మిర్చి తడిసి ముద్దైంది. పంట కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నించినప్పటికీ ఈదురు గాలులు ఇబ్బందికరంగా మారాయి. కళ్ళాల్లో మిర్చి నీటి పాలైంది. ఇప్పటికే తెగుళ్ళతో మిర్చి పంట దిగుబడి సగానికి తగ్గిపోయింది. ధరలు ఆశాజనకంగా ఉండడంతో పెట్టుబడులు వస్తాయని భావించారు రైతులు. పంట అమ్ముకోవడానికి సిద్ధమైన దశలో కురిసిన వర్షాలతో కోలుకోలేమంటున్నారు. అకాల వర్షాలు మిర్చి రైతులకు శాపంలా మారాయి. చేతికి వచ్చిన మిర్చి పంట కళ్ళ ముందే తడిసి ముద్దైంది. ఎకరాకు లక్షన్నర నుంచి రెండున్నర లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి సాగు చేస్తే ఆ కష్టం అంతా నీటి పాలైందని ఆవేదన చెందుతున్నారు. దీని ఎఫెక్ట్ బాగా రైతుల మీద మామూలుగా 20 వేలు ఉందని పేరుకే గానీ 4 లక్షల రూపాయల దాకా పెట్టుబడి అవుతుంది. దీనివల్ల మామూలుగా మిర్చి బాగా డామేజ్ అయింది. ఈ వాతావరణానికి బాగా విపరీతమైన గాలి దోలింది. గాలి దోలి పట్టలన్నీ లేసిపోయినాయి. దీంతో మిర్చి మొత్తం తడిసిపోయింది. ఇదిలా ఉండగా, అకాల వర్షాలతో పంటలకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖ అధికారులతో తాజాగా సమీక్ష నిర్వహించారు. పంట నష్టం వివరాలు సేకరించాలని ఆదేశించారు. దెబ్బతిన్న పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. కృష్ణ, నెల్లూరు, సత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించి 16 మండలాల్లోని 89 గ్రామాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నట్లు అధికారులు సీఎం కి వివరించారు. 384 హెక్టార్లలో వరి, 630 హెక్టార్లలో మొక్కజొన్న, 200 హెక్టార్లలో మినుము పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. అయితే పూర్తి స్థాయిలో పంట నష్టం వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు. అలాగే వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇస్తూ అప్రమత్తం చేయాలన్నారు. తద్వారా పంట నష్టం తగ్గించగలిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. అకాల వర్షాలు మరోసారి వ్యవసాయ రంగంలోని అస్థిరతను బహిర్గతం చేశాయి.

# ఉత్తరాంధ్ర అభివృద్ధికి మరో మణిహారం ఆర్సెలార్ మిట్టల్

● ఉత్తరాంధ్ర అభివృద్ధిని 20 నెలల్లో చంద్రబాబు చేసి చూపించారు ● గత వైసీపీ పాలనలో ఐదేళ్లల్లో ఉత్తరాంధ్రను నిర్లక్ష్యం చేశారు ● ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చి అభివృద్ధిని అడ్డుకున్నారు ● సమాజం పట్ల, తల్లి, చెల్లి పట్ల కనికరం లేనివాడు నాయకుడిగా ఎలా రాణిస్తాడు? ● రాష్ట్ర ఆడబిడ్డగా అన్యాయం జరిగితే అండగా నిలిచే బాధ్యత టీడీపీది
● ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మారి, విధ్వంసానికి గురైన ఉత్తరాంధ్ర ప్రాంతం.. నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. కేవలం రెండేళ్లు కూడా పూర్తికాకముందే ఉత్తరాంధ్రను పారిశ్రామిక హబ్‌గా మార్చేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రేపు శంకుస్థాపన చేయబోతున్నారు. దాదాపు 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టును 2029 కల్లా పూర్తి చేయాలని ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉంది. ఈ ఒక్క పరిశ్రమ ద్వారానే దాదాపు లక్ష మందికి పైగా నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్ నాటికి ప్రారంభం కాబోతోంది. స్టీల్ ప్లాంట్, ఎయిర్‌పోర్ట్.. ఈ రెండు ప్రాజెక్టులు ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్ల వంటివని, ఇవి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఉత్తరాంధ్ర వనరులను దోచుకున్నారు తప్ప, ఇక్కడి యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదు. నాడు మనోభావాలను దెబ్బతీసేలా పాలన సాగింది. కానీ నేడు చంద్రబాబు గారి పాలనా అనుభవం, విజన్ వల్ల రెండేళ్లు కాకముందే ఫలితాలు కనిపిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు లోకేష్ బాబు, బీజేపీ నాయకత్వం.. రాష్ట్రానికి నాలుగు స్తంభాలుగా నిలబడి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు గత ప్రభుత్వానికి, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదని.. చేతల్లో చూపిస్తున్నామని స్పష్టం చేశారు.

గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చి అభివృద్ధికి పట్టం కట్టారని, అయితే ఓటమి తర్వాత కూడా జగన్ మోహన్ రెడ్డి తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని విమర్శించారు. కన్నతల్లిని, తోబుట్టువును కూడా గౌరవించలేని వ్యక్తికి సమాజంలో ఉండే అర్హత లేదని ధ్వజమెత్తారు. లోకంలో ఏ బిడ్డ అయినా అమ్మను దైవంగా భావిస్తాడు. కానీ జగన్ మోహన్ రెడ్డి మాత్రం తన స్వార్థం కోసం కన్నతల్లి విజయమ్మ గారినే కోర్టులకు ఈడ్చి, ఆమెను మానసిక వేదనకు గురిచేస్తున్నారు. పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య. సొంత తల్లి పట్ల, చెల్లి పట్ల కనీస సానుభూతి, గౌరవం లేని ఈ వ్యక్తిని ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా భరించడం మన దౌర్భాగ్యం. చరిత్రలో రాక్షసులు కూడా దేవుళ్లను కొలిచిన సందర్భాలు ఉన్నాయి కానీ, జగన్ కు అటు దైవభక్తి లేదు.. ఇటు మాతృభక్తి లేదు. కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం వేంకటేశ్వర స్వామి. గత ఐదేళ్లు హిందూ ధర్మాన్ని నాశనం చేసిన జగన్, ఇప్పుడు స్వామి వారి ప్రసాదం విషయంలో కూడా తన పేటీఎం బ్యాచ్ ద్వారా అబద్ధపు ప్రచారాలు చేయిస్తూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు, ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువస్తుంటే.. పరిశ్రమలు రాకూడదు, భావితరాలకు ఉపాధి లభించకూడదు అనే కుట్రతో జగన్ విషప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం బాగుపడినా ఆయనకు నచ్చదు. రాబోయే స్థానిక ఎన్నికల్లో, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించండి అని చెప్పడం చాలా చిన్న మాట. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తులను సమాజం నుంచి సంఘ బహిష్కరణ చేయాలి. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న జగన్ మోహన్ రెడ్డికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రజలారా.. గత ఐదేళ్ల దోపిడీని, ప్రస్తుత కుట్రలను గమనించి చైతన్యవంతులు కావాలన్నారు.

సొంత చిన్నాన వివేకానంద రెడ్డి గారు దారుణ హత్యకు గురైతే.. మొదట గుండెపోటు అని కట్టుకథలు అల్లి, ఆ తర్వాత 'నారాసుర రక్త చరిత్ర' అంటూ సాక్షిలో తప్పుడు రాతలు రాశారు. సాక్షాత్తూ సొంత బాబాయి కూతురే (సునీతమ్మ) నిందితులు ఎవరో చెప్తుంటే, వారిని కాపాడటానికి జగన్ ఎందుకు తాపత్రయ పడుతున్నారు? రాజకీయం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయని మనస్తత్వం జగన్‌ది. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు గారిని నోటికొచ్చినట్లు దూషించడం జగన్‌కు అలవాటుగా మారింది. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 'నడిరోడ్డుపై కాల్చి చంపండి' అని రెచ్చగొట్టారు, అసెంబ్లీలో అవమానకరంగా మాట్లాడారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆయన ఆలోచనల్లో మార్పు రాకపోవడం దురదృష్టకరం. చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాధ్యతాయుతమైన నాయకుడిగా ఎలా ఉండాలో చూపించారు, ఇప్పుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని ఎలా నడిపించాలో హుందాతనంతో చేసి చూపిస్తున్నారు. ఆ హుందాతనం జగన్‌కు కలలో కూడా రాదు. ప్రజా సమస్యల మీద మాట్లాడటానికి అసెంబ్లీకి రావాలని కూటమి ప్రభుత్వం అవకాశం ఇస్తున్నా.. జగన్ మాత్రం రారు. నాలుగు గోడల మధ్య కూర్చొని ప్రెస్ మీట్లు పెట్టి, అబద్ధపు ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తున్నారు. ప్రజల దృష్టిని మళ్లించడానికి ఎక్కడో ఒకచోట గొడవలు జరగాలని కోరుకునే వ్యక్తి జగన్. ఇలాంటి వ్యక్తిని మనం ఇంకా భరిస్తే మన భావితరాల సంపద, గౌరవం, భవిష్యత్తు పూర్తిగా నాశనమవుతాయి. వ్యవస్థలను భ్రష్టు పట్టించే జగన్ లాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తీరు వల్ల జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ పరువు పోతోందని ఎంపీ కలిశెట్టి ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ అపవిత్రత నుంచి మొదలుకొని, సొంత కుటుంబ సభ్యుల పట్ల ఆయన ప్రవర్తిస్తున్న తీరు వరకు ఢిల్లీలో అందరూ ఛీత్కరించుకుంటున్నారని పేర్కొన్నారు. సొంత తల్లిని, చెల్లిని ఇంటి నుంచి బయటకు గెంటివేసి, వారిపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం ఏ రకమైన రాజకీయం? దీనిని 'మా ఇంటి వ్యవహారం' అని జగన్ తప్పించుకోలేరు. ఇది రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశం. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రేపు రాష్ట్ర మహిళలకు ఏం భరోసా ఇస్తారు? గ్రామాల్లో సైతం ప్రజలు జగన్ దుర్మార్గం గురించి చర్చించుకుంటున్నారు. తండ్రి స్థానంలో ఉండి కుటుంబాన్ని గౌరవించాల్సిన వ్యక్తి, ఇలా నీచంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. మీ కుటుంబ గొడవలకు, మీ పేటీఎం బ్యాచ్ చేసే తప్పుడు పోస్టులకు చంద్రబాబు నాయుడు గారికి, కూటమి ప్రభుత్వానికి ఏం సంబంధం? మాకు అబద్ధాలు చెప్పే తీరిక లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి మేమంతా అహర్నిశలు శ్రమిస్తున్నాం. అధికారం కోసం జగన్ గతంలో ఎలా సానుభూతి పొందారో, నేడు ఎలా వ్యవహరిస్తున్నారో వివరిస్తూ యువత సోషల్ మీడియాలో కొన్ని వీడియోలు విడుదల చేశారు. ఆ వీడియోలు చూస్తే ఆయన వ్యక్తిత్వం ఎంత దారుణమో అర్థమవుతుంది. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా మాట్లాడే జగన్ నైజాన్ని ప్రజలు గమనిస్తున్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, రాష్ట్ర సంపద సృష్టించడం కోసం చంద్రబాబు నాయుడు గారు పడుతున్న తపనకు ప్రజలంతా మద్దతుగా నిలవాలి. అభివృద్ధిని అడ్డుకోవాలని జగన్ చేస్తున్న కుట్రలను మనందరం కలిసి భగ్నం చేయాలి. ఇలాంటి వ్యక్తులను, వారికి మద్దతు ఇచ్చే నాయకులను ప్రజలు సామాజికంగా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

# సీబీజీ ప్లాంట్లతో గ్రీన్ ఎనర్జీ వైపు ఏపీ కీలక అడుగు



● అప్ గ్రేడ్ కానున్న విజయవాడ ప్లాంట్ ● గ్రీన్ ఎనర్జీ విస్తరణ, పట్టణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత


ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పట్టణ వ్యర్థాల నిర్వహణలో సరికొత్త మార్పులకు నాంది పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రోజురోజుకూ పెరుగుతున్న ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడమే కాకుండా, వాటిని విలువైన ఇంధన వనరుగా మలచే దిశగా కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. పర్యావరణ పరిరక్షణ, శుద్ధ ఇంధన ఉత్పత్తి, పట్టణ పారిశుధ్య మెరుగుదల అనే మూడు లక్ష్యాలను ఒకేసారి సాధించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది. ఈ క్రమంలో రాజమండ్రి, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు నగరాల్లో కొత్తగా సీబీజీ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. అలాగే విజయవాడలో ఇప్పటికే పనిచేస్తున్న ప్లాంట్‌ను అప్‌గ్రేడ్ చేసి సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపడుతున్నారు. మొత్తం రూ.59.85 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు మంజూరు కాగా, ప్రతి ప్లాంట్ రోజుకు 25 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో పనిచేయనుంది. పట్టణాల్లో వేగంగా పెరుగుతున్న చెత్త సమస్య ఈ ప్రాజెక్టు అవసరాన్ని స్పష్టంగా చూపుతోంది. ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల్లో పెద్ద భాగం డంపింగ్ యార్డులకు చేరి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ముఖ్యంగా సేంద్రియ వ్యర్థాల నుంచి విడుదలయ్యే మీథేన్ వాయువు వాతావరణ మార్పులకు దోహదం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో ప్రాసెస్ చేసి ఇంధనంగా మార్పిడి చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, పునరుత్పాదక శక్తి వనరులను పెంపొందించే అవకాశం కలుగుతోంది. సీబీజీ ప్లాంట్లలో అనాయిరోబిక్ డైజేషన్ అనే సాంకేతిక విధానం ద్వారా సేంద్రియ వ్యర్థాలను విచ్ఛిన్నం చేసి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేస్తారు. ఈ గ్యాస్‌ను శుద్ధి చేసి కంప్రెస్డ్ బయో గ్యాస్‌గా మారుస్తారు. ఉత్పత్తి అయ్యే గ్యాస్‌ను వాహన ఇంధనంగా, పరిశ్రమల అవసరాలకు వినియోగించవచ్చు. అదనంగా ఉత్పత్తి అయ్యే స్లర్రీను సేంద్రియ ఎరువుగా ఉపయోగించుకోవచ్చు. దీంతో వ్యర్థాల నిర్వహణ మాత్రమే కాకుండా వ్యవసాయానికి కూడా మేలు చేకూరుతుంది. ఉత్పాదక వ్యయం పరంగా చూస్తే, ఒక టన్ను సేంద్రియ వ్యర్థం నుంచి సుమారు 80 నుంచి 100 క్యూబిక్ మీటర్ల వరకు బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. దీనిని సీబీజీ మార్పిడి చేయడంలో యూనిట్‌కు సగటున రూ.45 నుంచి రూ.60 వరకు ఖర్చు అవుతుందని నిపుణుల అంచనా. అయితే ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, కార్బన్ క్రెడిట్లు, ఉప ఉత్పత్తులైన సేంద్రియ ఎరువుల విక్రయం వంటి అంశాల వల్ల ఈ ప్రాజెక్టులు ఆర్థికంగా లాభదాయకంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, రవాణా, ప్రాసెసింగ్ వంటి రంగాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగాలు సృష్టించబడతాయి. అలాగే పట్టణాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో ప్రజల ఆరోగ్యంపై కూడా సానుకూల ప్రభావం పడనుంది. మొత్తంగా చూస్తే, వ్యర్థాలను సమస్యగా కాకుండా వనరుగా మార్చే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విస్తరణకు, పట్టణాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు కీలక మైలురాయిగా నిలవనుంది.

# ఏపీలో తొలి సెమీకండక్టర్ ప్రాజెక్టు

విశాఖకు గ్రీన్ సిగ్నల్ : ఆంధ్రప్రదేశ్‌లో సెమీకండక్టర్ల తయారీ రంగం అభివృద్ధిలో కీలక ముందడుగు పడింది. విశాఖపట్నంలో భారీ సెమీకండక్టర్ అసెంబ్లీ, టెస్టింగ్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఏఎస్ఐపీ) సంస్థ ఈ యూనిట్‌ను స్థాపించనుండగా, ఇందుకోసం మొత్తం రూ.2,387.81 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు కోసం విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో 30 ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 2024--29 కింద ఈ ప్రాజెక్టుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా ఎకరా భూమిని కేవలం ఒక్క రూపాయికే కేటాయించారు. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేయనున్నారు. మొదటి దశలో రూ.547.09 కోట్లు, రెండో దశ విస్తరణకు సుమారు రూ.1,840 కోట్ల పెట్టుబడి పెట్టనున్నారు. ఈ పరిశ్రమ ద్వారా సుమారు 1,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. మొదటి దశ పనులను 2027 జులై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

**ఏపీకి కొత్త దిశ చూపే హైటెక్ రంగం**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక స్థానాన్ని సంపాదించుకున్న సెమీకండక్టర్ పరిశ్రమ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టడం రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ఊపునిస్తోంది. మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఆటోమొబైల్, టెలికాం, రక్షణ వంటి రంగాల్లో విస్తృతంగా ఉపయోగించే చిప్‌ల తయారీ ఈ పరిశ్రమలో జరుగుతుంది. సెమీకండక్టర్లు అనేవి విద్యుత్ ప్రవాహాన్ని నియంత్రించగల పదార్థాలు. ముఖ్యంగా సిలికాన్‌తో తయారయ్యే ఈ చిప్‌లు ఎలక్ట్రానిక్ పరికరాల మేధస్సుగా పనిచేస్తాయి. ఈ చిప్‌ల తయారీ ప్రక్రియ మూడు ప్రధాన దశల్లో జరుగుతుంది. మొదట డిజైన్ దశలో చిప్ రూపకల్పన జరుగుతుండగా, రెండో దశలో ఫ్యాబ్రికేషన్ ద్వారా సిలికాన్ వాఫర్లపై సూక్ష్మ స్థాయిలో తయారీ జరుగుతుంది. చివరి దశలో అసెంబ్లీ, టెస్టింగ్ ప్రక్రియ ద్వారా చిప్‌లను ప్యాకేజింగ్ చేసి వాటి పనితీరును పరీక్షిస్తారు. విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న యూనిట్ ప్రధానంగా అసెంబ్లీ, టెస్టింగ్ విభాగానికి చెందినదిగా అధికారులు చెబుతున్నారు. ఈ విభాగం తక్కువ పెట్టుబడితో ప్రారంభించగలిగినప్పటికీ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా చిప్‌లకు



పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఈ రంగానికి ప్రాధాన్యం మరింత పెరిగింది. కరోనా మహమ్మారి అనంతరం సరఫరా లోపాలు ఎదురుకావడంతో అనేక దేశాలు స్వదేశీ ఉత్పత్తిపై దృష్టి సారించాయి. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కూడా సెమీకండక్టర్ రంగానికి ప్రోత్సాహకాలు అందిస్తూ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ పరిశ్రమ స్థాపనతో రాష్ట్రానికి పలు విధాలుగా లాభం కలగనుంది.

రాష్ట్రీయం
ఆంధ్రప్రదేశ్

## త్వరలోనే బీసీ రక్షణ చట్టానికి తుది రూపు



నూజివీడు/ఏలూరు, సూర్యప్రతినిధి : సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి రోజూ పండగేనని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వెలిబుచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. వడ్డెర్లను ఎస్టీలో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, బ్రిటీషర్ల దాష్టీకాలను ఎదిరించి... మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటం జరిపిన యోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు. ఓబన్న చేసిన పోరాటాన్ని ముందు తరాలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు సంకల్పించారన్నారు. దీనిలో భాగంగా ఓబన్న జయంతిని అధికారికంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించాలని శాశ్వత జీవో జారీచేశారన్నారు. గత సంవత్సరం గుంటూరులో, ఈ ఏడాది అనంతపురంలో ఓబన్న జయంతిని అధికారికంగా జరుపుకున్నామన్నారు. నూజివీడులో వడ్డే ఓబన్న విగ్రహం ఆవిష్కరించడం అభినందనీయమని మంత్రి సవిత కొనియాడారు.

ఎంఎస్ఎంఈ పార్కుల్లో బీసీలకు ప్రాధాన్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిందన్నారు. ఉగాది సందర్భంగా నిరుద్యోగ యువతకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెబుతూ, జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పథకాలతో ఎక్కువగా లబ్ధి పొందేది బీసీలేనని మంత్రి స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి రోజూ పండుగ వాతావరణమే ఉంటోందన్నారు. బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వాలవేనన్నారు. బీసీ రక్షణ చట్టం తుది ముసాయిదా సిద్ధమైందని, త్వరలోనే ఈ చట్టాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు కేబినెట్ లో ఎనిమిది మంది బీసీ మంత్రులకు కీలక శాఖలు అప్పగించారన్నారు. కేంద్రమంత్రిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన కింజరాపు రామ్మోహననాయుడికి అవకాశమిచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజక వర్గంలోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, వాటిలో బీసీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు.

వడ్డెర్లకు చంద్రన్న వెన్నుదన్ను


వడ్డెర్ల సామాజిక వర్గీయులకు అన్నివిధాలా సీఎం చంద్రబాబు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. వడ్డెరలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం రాయితీ కల్పించామన్నారు. వడ్డెరలకు మైనింగ్ లీజు రిజర్వేషన్లు రద్దు చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు. వడ్డెర్లను ఎస్టీలో చేర్చే విషయమై సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

## రాష్ట్ర పండుగగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు.

## నంది అవార్డులకు మళ్లీ నాంది



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ఠాత్మక నంది అవార్డుల పునఃప్రారంభానికి ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. కొంతకాలంగా నిలిచిపోయిన ఈ అవార్డులను తిరిగి ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడుతూ, కళాకారులకు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే నంది అవార్డుల ప్రధానోత్సవాన్ని నిర్వహిస్తామని వెల్లడించారు. ఇటీవల తెలంగాణలో జరిగిన 'గద్దర్ ఫిలిం అవార్డ్స్' కార్యక్రమంలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఈ అంశాన్ని మళ్లీ చర్చకు తెచ్చాయి. కళాకారులను గౌరవించడంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిందని ఆయన పరోక్షంగా వ్యక్తం చేసిన ఆవేదనకు స్పందనగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నంది అవార్డులు 1964లో ప్రారంభమయ్యాయి. తెలుగు సినిమా, టెలివిజన్, నాటక రంగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులను సత్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రవేశపెట్టింది. సంవత్సరానికొకసారి ప్రదానం చేస్తూ వచ్చారు. చివరిసారిగా 2017లో (2014, 2015, 2016 సంవత్సరాలకు సంబంధించిన అవార్డులు కలిపి) నంది అవార్డులను ప్రకటించారు. ఆ తర్వాత వివాదాలు, పరిపాలనా మార్పులు, రాజకీయ పరిస్థితుల కారణంగా ఈ అవార్డుల ప్రక్రియ నిలిచిపోయింది. ముఖ్యంగా అవార్డుల ఎంపికపై పక్షపాతం ఆరోపణలు రావడం కూడా వాటి నిలిపివేతకు ఒక కారణంగా భావించబడింది.

**ఇప్పుడు ఎందుకు పునఃప్రారంభం?**

ప్రస్తుతం ప్రభుత్వం కళారంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకుంది. సినీ, టెలివిజన్, నాటక రంగాలకు మళ్లీ ఉత్సాహం తీసుకురావాలనే లక్ష్యంతో నంది అవార్డులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటోంది. పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ ఉండేలా ప్రత్యేక జ్యూరీని ఏర్పాటు చేసి, విధివిధానాలను త్వరలో ప్రకటించనున్నారు. విశాఖపట్నాన్ని సినీ నిర్మాణాల కేంద్రంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నగరంలోని అద్భుతమైన లోకేషన్లను వినియోగించుకునేలా నిర్మాతలకు ప్రోత్సాహం అందించడంతో పాటు, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. దీని ద్వారా స్థానిక కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

# సినిమా

# పవన్.. సురేందర్‌రెడ్డి కలయికలో...

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో దర్శకుడు సురేందర్ రెడ్డి చేయనున్న ప్రాజెక్ట్ టాలీవుడ్‌లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు స్టైలిష్, కమర్షియల్ ఎంటర్‌టైనర్లతో టాప్ డైరెక్టర్లలో స్థానం సంపాదించిన సురేందర్ రెడ్డి.. గత కొన్నేళ్లుగా మాత్రం వరుస ఫ్లాప్స్‌తో వెనుకబడ్డారు. కిక్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన, అదే సినిమాకు సీక్వెల్ గా వచ్చిన కిక్-2తో భారీ డిజాస్టర్ ఎదుర్కొన్నారు. ఆ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న సురేందర్ రెడ్డి, రామ్ చరణ్ తో ధృవ సినిమాను తెరకెక్కించి హిట్ అందుకున్నారు. అయితే అది తమిళ రీమేక్ కావడంతో పూర్తి స్థాయి ఒరిజినల్ క్రెడిట్ ఆయనకు దక్కలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. తర్వాత మెగాస్టార్ చిరంజీవితో రూపొందించిన సైరా నరసింహా రెడ్డి భారీ అంచనాలతో విడుదలైంది. విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, పాన్ ఇండియా స్థాయిలో ఆశించిన వసూళ్లు రాబట్టలేకపోయింది. ఇక ఇటీవల అఖిల్ అక్కినేని హీరోగా తెరకెక్కిన ఏజెంట్ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఆ చిత్రం అతిపెద్ద డిజాస్టర్లలో ఒకటిగా నిలవడంతో సురేందర్ రెడ్డి కెరీర్ పై ప్రశ్నలు తలెత్తాయి. అలాంటి పరిస్థితుల్లోనే ఇప్పుడు పవన్ కళ్యాణ్‌తో ఆయన చేయబోతున్న కొత్త సినిమా కీలకంగా మారింది. స్టార్ హీరో పవన్ కళ్యాణ్‌తో మూవీ అనగానే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో ఆ ప్రాజెక్ట్ సురేందర్ రెడ్డికి కమ్ బ్యాక్ మూవీగా నిలుస్తుందా అన్న చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. అయితే పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్, సురేందర్ రెడ్డి స్టైలిష్ టేకింగ్ కలిస్తే ఒక పవర్ ఫుల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ రావొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అయితే సురేందర్ రెడ్డి సినిమాల్లో స్టైలిష్ ప్రెజెంటేషన్, హీరో ఎలివేషన్స్ ప్రధానంగా ఉంటాయి. కానీ ప్రస్తుత ట్రెండ్ ను పరిశీలిస్తే, కేవలం ఎలివేషన్స్ తో సరిపోదని స్పష్టమవుతోంది. ప్రేక్షకులు ఇప్పుడు స్ట్రాంగ్ స్టోరీ, ఎమోషన్స్, కంటెంట్ కు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇటీవల విజయాలు సాధించిన చిత్రాలు కూడా ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కించే కొత్త సినిమా విషయంలో సురేందర్ రెడ్డి మరింత జాగ్రత్తగా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మాస్ అంశాలతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కథను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ కు సరిపోయే కథతో పాటు భావోద్వేగానికి కూడా ప్రాధాన్యత ఇస్తేనే సినిమా విజయవంతం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. లేకుంటే కష్టమనే చెప్పాలి. అయితే అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో సాగే పక్కా మాస్ ఎంటర్టైనర్ గా సినిమా రూపుదిద్దుకోనున్నట్లు టాక్ వినిపిస్తోం





## పింక్ లెహంగాలో మిల్కీబ్యూటీ

టాలీవుడ్ మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తనదైన అందం.. అభినయంతో రెండు దశాబ్దాల కాలంగా ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు. కేవలం వెండితెరపైనే కాకుండా, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తమన్నా తనదైన ముద్ర వేస్తోంది. తాజాగా లక్మే ఫ్యాషన్ వీక్ వేదికగా తమన్నా ధరించిన పింక్ డిజైనర్ దుస్తులు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ ఫోటో స్టోరీలో తమన్నా మెరుపులు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మిల్కీ గ్లామర్ చూస్తుంటే ఇప్పటికీ కాలేజీ అమ్మాయిలాగే ఉందంటూ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ భూమిక శర్మ రూపొందించిన ఆఫ్టర్ గ్లో కలెక్షన్‌లో భాగంగా తమన్నా ఈ పింక్ కలర్ మోడ్రన్ లెహంగాలో మెరిశారు. ఈ దుస్తుల గురించి తమన్నా స్పందిస్తూ ఈ డ్రెస్ ధరించడం చాలా సౌకర్యవంతంగా ఉందని తెలిపారు. ఇది ప్లేఫుల్‌గా, మోడ్రన్‌గా ఉంటూనే ఒక రకమైన ప్రశాంతతను, మెరుపును ఇస్తోందని తన ఇన్‌స్టాలో పేర్కొన్నారు. ఫ్యాషన్ ప్రపంచంలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని కోరుకునే వారికి ఈ లుక్ ఒక స్ఫూర్తిగా నిలుస్తోంది. ఈ పింక్ లెహంగాపై చేసిన సునిశితమైన ఎంబ్రాయిడరీ వర్క్.. జతగా ఎంపిక చేసుకున్న మోడ్రన్ బ్లౌజ్ తమన్నా అందాన్ని రెట్టింపు చేశాయి. ఆధునికత, సంప్రదాయం కలగలిసిన ఈ లెహంగాలో ఎంతో హుందాగా కనిపిస్తున్నారు. ఈ ఫోటోలను చూసిన అభిమానులతో పాటు తోటి నటి కాజల్ అగర్వాల్ సైతం ఈ లుక్‌కు ఫిదా అయిపోయారు. ప్రస్తుతం ఈ ఫోటోలు ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. కెరీర్ మ్యాటర్‌కి వస్తే.. ప్రస్తుతం సెలక్టివ్‌గా సినిమాలు చేస్తున్నారు. కేవలం వెండితెరకే పరిమితం కాకుండా ఓటిటి ప్లాట్‌ఫామ్స్ పై కూడా తన హవా కొనసాగిస్తూ వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటున్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న సినిమాల్లో నటిస్తూ తన విలక్షణతను చాటుకుంటున్నారు. ప్రస్తుతం సినిమాల విషయానికి వస్తే 'పురుషన్', షాహిద్‌తో ఓ రోమియో, అజయ్ దేవగన్‌తో రేంజర్ చిత్రాల్లో నటిస్తోంది. 'వివాన్ - ఫోర్స్ ఆఫ్ ద ఫారెస్ట్' షూటింగ్ దశలో ఉంది. ఈ ప్రాజెక్టులపై మంచి అంచనాలు ఉన్నాయి. సినిమాలతో పాటు నెట్‌ఫ్లిక్స్ , హాట్‌స్టార్ వంటి ప్రముఖ ఓటిటి సంస్థల కోసం కొన్ని ఆసక్తికరమైన వెబ్ ఒరిజినల్స్‌లో నటించనున్నారని సమాచారం. వీటితో పాటు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్ ద్వారా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారట. స్టైలిష్ లుక్స్‌తో ఫ్యాషన్ ప్రియులను.. పవర్‌ఫుల్ పాత్రలతో సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ తమన్నా తన ప్రస్థానాన్ని దిగ్విజయంగా కొనసాగిస్తోంది.

## తెరచాప ట్రైలర్ లాంచ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా తెరకెక్కుతున్న చిత్రం తెరచాప. జోయల్ జార్జ్ దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో నవీన్ రాజ్‌శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్య పాత్రలో నటించగా రాజీవ్ కనకాల, పృథ్వీ రాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, ఫిష్ వెంకట్, జబర్దస్త్ అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి, నాగ వంశీ, శ్రీనివాస్ నేస, చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల్ క్రిష్, ఎం.ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. రాజు బొడసింగి ఎడిటింగ్ చేయగా జీవన్ జార్జ్ కోరియోగ్రఫీ చేశారు. విడుదల తేది దగ్గర వుతున్న సందర్భంగా చిత్ర బృందం ఈ సినిమా ట్రైలర్ ను విడుదల చేయ డం జరిగింది. తెరచాప ట్రైలర్ చూస్తుంటే ఆహ్లాదకరమైన బ్యాగ్రౌండ్ మ్యూజిక్‌తో మొదలై సముద్రతీరంలో ఉండే ఒక ఊరి కథలా అనిపిస్తుంది. ఊరంటే మనుషుల మధ్య ప్రేమ, ఆప్యాయతలుతో పాటు రాజకీయాలు, భేద భావాలు ఉండడం కూడా సహజమే. అటువంటి పరిస్థితుల మధ్య ఒక యువకుడు తన ఊరిలో ఉన్న పరిస్థితుల పట్ల పోరాడుతున్నట్లు అర్థమవు తుంది. డైలాగ్స్ ఇంకా టేకింగ్ చాలా బాగున్నాయి. ఒక్క మాటలో చెప్పా లంటే తెలుగు చిత్ర పరిశ్రమలో ఒక బెంచ్ మార్క్ సృష్టించే విలేజ్ పొలిటికల్ డ్రామాలా అనిపిస్తుంది.



## 'అరెరే.. అరెరే..' మ్యూజిక్ ఆల్బమ్



సింగర్, నటి దియా అందించిన 'అరెరే.. అరెరే..' మ్యూజిక్ వీడియో ఆల్బమ్ విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. బటర్‌ఫ్లై మ్యూజిక్ బ్యానర్‌పై రూపొందిన ఈ మ్యూజిక్ వీడియో విడుదలకు సినీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య, హీరో పూరి ఆకాష్, సినీ ప్రముఖులు సమీర్, సాగర్, ప్రముఖ సంగీత దర్శకుడు రఘు కుంచె, నటుడు, మిమిక్రి శివారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ఆడియోను విడుదల చేసి చిత్రబృందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.ఎన్. ఆదిత్య మాట్లాడుతూ "దియా ఒక వండర్‌ఫుల్ టాలెంట్. ఈ అరెరే.. అరెరే.. మ్యూజిక్ ఆల్బమ్ చాలా హృద్యంగా ఉంది. ఆమె గాత్రం, నటన రెండింట్లోనూ ప్రతిభ స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి కొత్త ప్రతిభలు ముందుకు రావడం తెలుగు సంగీత రంగానికి మంచి సంకేతం. ఈ ఆల్బమ్ పెద్ద విజయం సాధించాలని ఆశిస్తున్నాను" అని అన్నారు.



## ప్రగ్య అందాల దాడి...

టాలీవుడ్‌లో కంచె సినిమాతో పద్ధతిగా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత తన గ్లామర్ పవర్‌తో అందరినీ ఆశ్చర్యపరిచిన బ్యూటీ ప్రగ్యా జైస్వాల్. బాలయ్య సరసన అఖండ లాంటి భారీ హిట్స్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ, సోషల్ మీడియాలో మాత్రం హాట్ ఫోటోషూట్లతో ఎప్పుడూ ట్రెండింగ్‌లో ఉంటుంది. తాజాగా బ్లూ కలర్ స్విమ్మింగ్ సూట్‌లో ప్రగ్యా చేసిన గ్లామర్ షో ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. పొట్టి డ్రెస్సులో అదిరిపోయే పోజులిస్తూ కుర్రాళ్లకు కునుకు లేకుండా చేస్తోంది అందాల భామ. ఆ విశేషాలు చూద్దాం.. కంచె నుంచి డాకు మహారాజ్ వరకు: ప్రగ్యా జైస్వాల్ కెరీర్ చాలా ఆసక్తికరంగా సాగుతోంది. దేగా అనే సినిమాతో ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు, క్రిష్ దర్శకత్వంలో వచ్చిన కంచె సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. ఆ సినిమాలో తన నటనతో, సాంప్రదాయక కట్టుబొట్టుతో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచు కుంది. ఆ తర్వాత జయ జానకీ నాయక, నక్షత్రం వంటి సినిమాల్లో నటించినా, బాలయ్యతో చేసిన అఖండ ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. తాజాగా 2025లో వచ్చిన డాకు మహారాజ్ విజ యంతో ప్రగ్యా మళ్ళీ ఫామ్‌లోకి వచ్చేసింది. బ్లూ స్విమ్ సూట్‌లో అందాల విందు: సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా, సోషల్ మీడియాలో తన ఫ్యాన్స్‌ను అలరించ డం మాత్రం ప్రగ్యా అస్సలు మర్చిపోదు. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫోటోలు చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. ఇక బ్లూ కలర్ స్విమ్మింగ్ డ్రెస్సులో స్విమ్మింగ్ పూల్ దగ్గర ప్రగ్యా ఇచ్చిన ఫోజులు స్టన్నింగ్‌గా ఉన్నాయి. తన ఎత్తుకు తగ్గ పర్ఫెక్ట్ బాడీ షేప్‌ను చూపిస్తూ, తన గ్లామర్‌తో సోషల్ మీడియాలో హీట్ పెంచేసింది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్లు ప్రగ్యా అందాల దాడి మొదలైంది అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. గ్లామర్ ఉన్నా అవకాశాల కోసం ఎదురుచూపు: అందం, అభినయం రెండూ పుష్కలంగా ఉన్నా, ప్రగ్యాకు ఆశించిన స్థాయిలో పెద్ద ఆఫర్లు రావడం లేదనే చెప్పాలి. టాలీవుడ్‌లో స్టార్ హీరోల సరసన నటించే సత్తా ఉన్నా, ఈమెకు అప్పుడప్పుడు గ్యాప్ వస్తోంది. అందుకే సోషల్ మీడియాను వేదికగా చేసుకుని తనలోని గ్లామర్ యాంగిల్‌ను మేకర్స్‌కు చూపిస్తోంది. కేవలం తెలుగులోనే కాదు, తమిళ్, హిందీ భాషల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించు కుంది. ప్రస్తుతం ఈ బ్లూ డ్రెస్ ఫోటోషూట్ ద్వారా మరోసారి హాట్ టాపిక్‌గా మారి, మంచి సినిమా అవకాశాలు వచ్చే ఛాన్స్ వుంది అంటున్నారు అభిమానులు. ప్రగ్యా జైస్వాల్ షేర్ చేసే ప్రతి ఫోటోకు లక్షల్లో లైకులు వస్తుంటాయి. మరీ ముఖ్యంగా ఇలాంటి మోడరన్ అండ్ బోల్డ్ లుక్స్‌లో ఆమెను చూడటానికి కుర్రాళ్లు తెగ ఇష్టపడుతుంటారు. వర్కవుట్స్ చేస్తూ తన ఫిట్‌నెస్‌ను కాపాడు కునే ఈ ముద్దుగుమ్మ, తన లేటెస్ట్ ఫోటోలతో ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.

## వింత కోడలు.. విచిత్ర ఫ్యామిలీ

బాలీవుడ్‌లో కంటెంట్ ఓరియెంటెడ్ కథలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యామి గౌతమ్ నయ్యి నవెల్లి అనే ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. హార్రర్ కామెడీ జానర్‌లో రూపొందుతున్న ఈ కొత్త సినిమా ద్వారా యామి తన కెరీర్‌లో మరో కొత్త మలుపు తీసుకోబోతున్నారు. ముఖ్యంగా కథ, డైరెక్షన్, ప్రొడక్షన్.. అన్నీ అంశాలు కలిసొచ్చే ఈ ప్రాజెక్ట్‌పై ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది. బాలాజీ మోహన్ దర్శకత్వంలో.. ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నది బాలాజీ మోహన్. ప్రత్యేకమైన నేరేషన్ స్టైల్, సున్నితమైన హ్యూమర్, మరియు రియలిస్టిక్ ఎమోషన్స్‌తో గుర్తింపు పొందిన బాలాజీ మోహన్.. ఈసారి



హార్రర్ కామెడీని ఎలా ప్రెజెంట్ చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఆయన గత సినిమాల్లో కనిపించిన ఎమోషన్స్, లైట్ హ్యూమర్ ఈ సినిమాలో కూడా కీలక పాత్ర పోషించనున్నాయి. అదే సమయంలో కథలోని మిస్టరీ ఎలిమెంట్స్‌కు ఆయన ఎలాంటి ట్రీట్‌మెంట్ ఇస్తారన్నది ఇప్పుడు ఈ సినిమాకు హైలైట్‌గా మారొచ్చు. తోపులు కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలకు క్వీన్ గా గుర్తింపు ఇక యామి గౌతమ్ విషయానికొస్తే తన కెరీర్‌ను పూర్తిగా కంటెంట్ ఆధారంగా మలుచుకున్న నటిగా పేరు తెచ్చుకున్నారు. కమర్షియల్ సినిమాల కంటే, పాత్రకు ప్రాధాన్యం ఉన్న కథలనే ఎంచుకుంటూ వస్తున్న ఆమె, కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలకు క్వీన్ గా పేరు తెచ్చుకున్నారు. ఈ కొత్త ప్రాజెక్ట్ కూడా అదే దారిలో కొనసాగుతుందని తెలుస్తోంది. ఒక సాధారణ కోడలిగా కనిపించే పాత్రలోనే యామి ఈసారి భిన్నమైన షేడ్స్‌ను చూపించనున్నారు. తరచూ వార్తల్లో యామి పేరు అయితే, యామి గౌతమ్ గురించి చర్చల్లో తరచుగా వినిపించే మరో అంశం ఆమె వ్యక్తిగత జీవితం. ప్రముఖ డైరెక్టర్ ఆదిత్య ధర్ భార్యగా గుర్తింపు ఉన్నప్పటికీ, యామి తన కెరీర్‌ను పూర్తిగా తన టాలెంట్‌తోనే నిలబెట్టుకున్నారు. ఈ సినిమా కూడా ఆమె వ్యక్తిగత గుర్తింపును మరింత బలపరిచే అవకాశముందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రొడక్షన్ పరంగా కూడా ఈ సినిమా బలమైన టీమ్‌ను కలిగి ఉంది. ప్రముఖ నిర్మాత ఆనంద్ ఎల్. రాయ్, హిమాన్షు శర్మ ఈ ప్రాజెక్టును నిర్మిస్తుండగా, అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ ఈ మూవీని సమర్పిస్తోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే ఒక గందరగోళంగా ఉన్న కుటుంబంలోకి అడుగుపెట్టిన ఒక అమ్మాయి, ఆ ఇంటిని పూర్తిగా మార్చేస్తుంది. కానీ ఆమె నిజంగా ఆదర్శ కోడలేనా? లేక వేరే లోకం నుంచి వచ్చిన దుష్ట శక్తా? అనే సందేహం కుటుంబ సభ్యుల్లో ఒకరికి కలుగుతుంది. ఈ అనుమానం చుట్టూ తిరిగే కథ, హార్రర్ మరియు కామెడీ మేళవింపుతో సాగుతుంది.

## పవన్ కళ్యాణ్ ప్రాజెక్ట్‌పై నిహారిక క్లారిటీ

నిహారిక కొణిదెల తన ప్రొడక్షన్ కెరీర్‌ను చాలా పద్ధతిగా ప్లాన్ చేసుకుంటున్నారు. రీసెంట్‌గా కమిటీ కుర్రోళ్లు సినిమాతో మంచి హిట్ కొట్టిన ఆమె, ఇప్పుడు సంతోష్ శోభన్‌తో రాక్షస అనే సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తన బాబాయ్ పవన్ కళ్యాణ్ ప్రాజెక్ట్‌పై ఆమె ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. పవన్ కళ్యాణ్‌తో సినిమా చేసే స్థాయి తనకు ఉందా? లేదా? అన్న విషయంపై నిహారిక ఇచ్చిన క్లారిటీ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి.. బాబాయ్ సినిమాపై నిహారిక మనసులో మాట: నిహారిక ప్రస్తుతం ప్రొడ్యూసర్‌గా తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని తాపత్రయపడుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో బాబాయ్ పవన్ కళ్యాణ్ గురించి



ప్రస్తావన రాగా, ఆమె చాలా వినయంగా సమాధానం ఇచ్చారు. ఇక పవన్ కళ్యాణ్‌తో సినిమా నిర్మించే అవకాశం వస్తే వదులుకుంటారా అని అడగగా, ఆయనతో సినిమా చేసే స్థాయికి నేను ఇంకా ఎదగాలి అని చెప్పారు. ప్రస్తుతం తాను చిన్న చిన్న సినిమాలు చేస్తూ మెళకువలు నేర్చుకుంటున్నానని, అనుభవం వచ్చాక కచ్చితంగా అలాంటి పెద్ద ప్రాజెక్ట్స్ గురించి ఆలోచిస్తానని స్పష్టం చేశారు. ఉస్తాద్ భగత్ సింగ్ చూశారా?: పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా గురించి కూడా నిహారిక ముచ్చటించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044